# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

GST No.37ACDFM5465G1Z1

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 212 | మంగళవారం 29-7-2025 | పేజీలు : 12 | వెల-3




# మెగా పీటీఎం.. గిన్నిస్ రికార్డు

**డేటా ఆడిట్ తర్వాత గిన్నిస్ బృందం ధ్రువీకరణ**

**61 వేల పాఠశాలల సమాచారం విశ్లేషణ**

**ఈనెల 10న మెగా పీటీఎం-2.0లో పాల్గొన్న 53.4 లక్షల మంది తల్లిదండ్రులు, టీచర్లు**

**ఆగస్టు రెండో వారంలో పత్రం అందజేత**

**ఈ రికార్డు టీచర్లకు అంకితం: లోకేశ్**

2లో

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (మెగా పీటీఎం-2.0) గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించింది. మెగా పీటీఎం నుంచి సేకరించిన డేటాను ఆడిట్ చేసిన తర్వాత ఈ రికార్డును గిన్నిస్ బృందం ధ్రువీకరించింది. ఇందులో మూడు ఫొటోగ్రాఫ్‌లు, ఒక వీడియో, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సంఖ్య వివరాలు ఉన్నాయి. ప్రతి పాఠశాలలో డేటాకు ఆ బడికి సంబంధం లేని వ్యక్తులను సాక్ష్యులుగా పరిగణించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ నియమించిన 40 మందికి పైగా ఆడిటర్లు.. 61 వేల పాఠశాలల నుంచి సమీకరించిన డేటాను విశ్లేషించారు. గిన్నిస్ రికార్డు ధ్రువీకరణ పత్రాన్ని ఆగస్టు రెండో వారంలో అమరావతిలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అందజేయనున్నారు. ఈనెల 10న రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మెగా పీటీఎం-2.0లో 53.4 లక్షల మంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ఇతర ఉద్యోగులు



# భూమి కోసం అలుపెరగని పోరాటం

**రెండేళ్లుగా సమస్యను పరిష్కరించని రెవెన్యూ అధికారులు**

**పీజీఆర్ యస్ లో జాయింట్ కలెక్టర్ కు మొర బాధితుడికి న్యాయం జరిగేనా..!!**

నంద్యాల,జులై 28పల్లె వెలుగు

2లో



## ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పిస్తాం

2లో

**రాష్ట్రంలో ఎంఆర్ఓ హబ్‌కు సహకరించండి.. ఎయిర్‌బస్‌కు మంత్రి లోకేశ్ ఆహ్వానం**

**ఆసియా-పసిఫిక్ ప్రెసిడెంట్ ఆనంద్ స్టాన్లీతో భేటీ.. ఎవర్ వోల్ట్ ఛైర్మన్ సైమన్ టాన్‌తోనూ సమావేశం**

**ఏపీలో బ్యాటరీ సెల్ యూనిట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి.. రెన్యూవబుల్ ఎనర్జీలో నైపుణ్య శిక్షణకు టాన్ ఓకే**

**బలమైన విద్యా వ్యవస్థకు సింగపూర్ సహకారం కావాలి.. విద్యావేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశంలో లోకేశ్**

**అభివృద్ధిలో భాగస్వాములు కావాలని డయాస్పోరా వలంటీర్లకు మంత్రి పిలుపు**

సింగపూర్ పర్యటనలో భాగంగా రాష్ట్ర మంత్రి లోకేశ్ పారిశ్రామిక దిగ్గజ సంస్థల ప్రతినిధులను కలిశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో తమ సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని ఆహ్వానించారు. సోమవారం ఆయన ఎయిర్‌బస్ ఆసియా-పసిఫిక్ ప్రెసిడెంట్

## ఆగస్టు 2న అన్నదాత-సుఖీభవ నిధులు

**పీఎం కిసాన్ సొమ్ముతోపాటు రైతుల ఖాతాల్లోకి రాష్ట్రంలోని 46.64 లక్షల కుటుంబాలకు లబ్ధి**

2లో





## తెలంగాణ సాధనకు జైపాల్‌రెడ్డి ఎనలేని కృషి

2లో

**మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం నివాళులు**



## టువాస్ పోర్ట్ నిర్మాణంలో ఏఐ వినియోగం

2లో

**ఆసక్తి చూపించిన చంద్రబాబు బృందం**

**అదే మోడల్‌లో ఏపీ పోర్టుల అభివృద్ధి**

**నిర్మాణ దశలు, వ్యయంపై సీఎం ఆరా**

## వైద్య వర్గాల్లో కలకలం



**ఎన్టీఆర్ ఆస్పత్రిలో అవినీతి, అక్రమాలపై త్వరితగతిన విచారణకు మంత్రి ఆదేశాలు**

**బాధ్యులైన వైద్యులు, సిబ్బందిపై చర్యలు చేపట్టాలి**

**రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు డిమాండ్**

2లో

స్థానిక జిల్లా కేంద్ర ఆస్పత్రి (ఎన్టీఆర్ వైద్యాలయం)లో గత వైసీపీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేసిన జారీ చేసిన ఆదేశాలు ప్రభుత్వ వైద్య వర్గాల్లో కలకలం సృష్టించాయి. అప్పట్లో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వైద్యులు, సిబ్బందిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అనకాపల్లిలోని ఎన్టీఆర్ వైద్యాలయంలో పలు అక్రమాలు జరిగాయి. ఇన్‌పెషేంట్ల తప్పుడు లెక్కలు, మందుల వినియోగాన్ని రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయకపోవడం, లెసెన్సు లేకుండా క్యాంటీన్ నిర్వహణ, రోజూ ఎంతమంది రోగులకు భోజనాలు సరఫరా చేస్తున్నారో రికార్డుల్లో నమోదు చేయకపోవడం, రోగులకు సరఫరా చేసే ఆహారంలో నాణ్యత లేకపోవడం వంటి ఆరోపణలు వచ్చాయి.

# భూమి కోసం అలుపెరగని పోరాటం

తన సొంత భూమి కోసం ఓ వ్యక్తి అలుపెరగని పోరాటం చేస్తున్నాడు. రెండేళ్లుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పరిష్కారం చూపడం లేదని వాపోయాడు. అంతేకాకుండా తన పొలాన్ని అక్రమంగా దున్ని విత్తనం కూడా వేసిన సంఘటన మిడుతూరు మండలం చెరుకుచర్ల గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు ఆళ్ల వెంకటరమణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మిడుతూరు మండలం చెరుకుచెర్ల గ్రామంలో ఎల్పిఎం నెంబర్ 102, పాత సర్వేనెంబర్ 34/1, 34/2 ల యందు 1.80 ఎకరముల భూమి ఆళ్ల వెంకటరమణకు కలదు. అయితే అదే గ్రామానికి చెందిన సొంత చిన్నాన్న గ్రామ రెవెన్యూ సహాయకుడు ఆళ్ల గాంధీ అనే చిరుద్యోగి అన్న కొడుకు అయినా ఆళ్ల వెంకటరమణ భూమిని అక్రమంగా దున్ని విత్తనం వేశారు. ఆళ్ల గాంధీకి తహసిల్దార్ శ్రీనివాసులు, వీఆర్వో బాలన్నలు అండదండలుగా పుష్కలంగా ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పొలాన్ని అక్రమంగా దున్నడంతో వెంకటరమణ మిడుతూరు పోలీసుస్టేషన్ నందు ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. తహసిల్దార్ విషయం ఏమి జరిగిందో నివేదికను సమర్పించాలని ఎస్సై సూచించినా ఇంతవరకు ఎలాంటి నివేదికను పోలీసులకు అందించలేదు.

దీంతో బాధితుడు తన సొంత భూమిని కూడా రక్షించుకోలేక ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరగలేక తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు. సోమవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చి జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ తేజను కలిసి సమస్యను వివరించి నా భూ సమస్యను పరిష్కరించి రక్షణ కల్పించాలని బాధితుడు వెంకటరమణ మొరపెట్టుకున్నారు. బాధితునికి న్యాయం చేస్తామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా బాధితుడు రెండేళ్లుగా మిడుతూరు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సమస్య మాత్రం పరిష్కారానికి నోచుకోక మళ్ళీ మొదటికే రావడం విచిత్రంగా మారింది. జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టిసారించి నా భూమిని అక్రమంగా సాగుచేసిన వీఆర్ఏ ఆళ్ల గాంధీ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అందుకు సహకరిస్తున్న తహసిల్దార్ శ్రీనివాసులు, వీఆర్వో బాలన్నలపై కూడా చర్యలు చేపట్టాలని అధికారులకు వేడుకుంటున్నా...

చివరకు బాధితుడికి న్యాయం జరిగేనా అని ప్రజా సంఘాల నాయకుల్లో భిన్నాభిప్రాయం వ్యక్తం అవుతోంది. పీజీఆర్ యస్ కార్యక్రమానికి ప్రతి సోమవారం భూ సమస్యల పైన అధికంగా ప్రజల నుంచీ వినతులు వస్తున్నా...పరిష్కారం మాత్రం అరకొర గానే ఉండటంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా భూమి కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న ఓ బాధితుడికి జిల్లా కలెక్టర్ పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వైద్య వర్గాల్లో కలకలం

వీటిపై అందిన ఫిర్యాదుల మేరకు 2020 ఫిబ్రవరిలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు తనిఖీలు నిర్వహించారు. అప్పటి డీసీహెచ్ఎస్తోపాటు తొమ్మిది మంది వైద్యులు, 12 మంది హెడ్ నర్సులు/ స్టాఫ్ నర్సులు అవినీతి, అక్రమాలకు పాల్పడినట్టు ఏసీబీ అధికారుల బృందం గుర్తించింది. వీరిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. అయితే తరువాత నాలుగేళ్లపాటు అధికారంలో వున్న వైసీపీ ప్రభుత్వం.. అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా, ఏసీబీ ఇచ్చిన నివేదికను బుట్టదాఖలు చేసింది. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలనే ఉద్దేశంతో ఐదేళ్ల క్రితం అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయంలో జరిగిన ఏసీబీ తనిఖీలు, అప్పటి ప్రభుత్వానికి సమర్పించిన నివేదికపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ దృష్టి సారించారు. వైసీపీ ప్రభుత్వం బుట్టదాఖలు చేసిన ఏసీబీ నివేదికను క్షుణ్ణంగా పరిశీలించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన 22 మంది వైద్యులు, సిబ్బందిపై శీఘ్రగతిన విచారణ చేయాలని ఆదేశించారు. ఈ విషయం పత్రికల్లో ప్రముఖంగా రావడం చర్చనీయాంశంగా మారింది. ఆస్పత్రిలో జరిగిన అవినీతి, అక్రమాలపై పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు మండిపడుతున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**అవినీతిపరులపై చర్యలు చేపట్టాలి**

**కొణతాల హరినాథబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ** ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేయాలి. ఎన్టీఆర్ వైద్యాలయంలో ఐదేళ్ల క్రితం జరిగిన అవినీతి, అక్రమాలపై ఏసీబీ అధికారులు నివేదికలు ఇచ్చినప్పటికీ అప్పటి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కూటమి ప్రభుత్వంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి స్పందించి శీఘ్ర విచారణకు ఆదేశించడం శుభపరిణామం. అవినీతి, అక్రమాలకు పాల్పడిన వైద్యులు, సిబ్బందిపై శాఖపరంగా చర్యలు చేపట్టాలి.

**మంత్రి ఆదేశాలను స్వాగతిస్తున్నాం**

**రాజాన దొరబాబు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి** ఎన్టీఆర్ వైద్యాలయంలో ఐదేళ్ల క్రితం జరిగిన అవినీతి, అక్రమాలపై చర్యలకు మంత్రి జారీ చేసిన ఆదేశాలను స్వాగతిస్తున్నాం. ఎన్టీఆర్ వైద్యాలయంలో ఇన్ పేషెంట్ల రిజిస్టర్ సక్రమంగా నిర్వహించేవారు కాదు. మందులను పక్కదారి పట్టించారు. రోగులకు నాణ్యమైన ఆహారాన్ని అందించలేదు. 2020లో ఏసీబీ అధికారులు ఇచ్చిన నివేదికను గత ప్రభుత్వం నాలుగేళ్లపాటు బయటపెట్టకపోవడం శోచనీయం. కూటమి ప్రభుత్వం ఇప్పుడు బయటపెట్టి, చర్యలకు ఉపక్రమించడం మంచి నిర్ణయం

**సమగ్ర విచారణ చేపట్టాలి**

**జి.కోటేశ్వరరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి** అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయంలో వైసీపీ పాలనలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలి. అప్పట్లో అక్రమాలకు పాల్పడిన 22 మంది వైద్యులు, నర్సులపై చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఆదేశాలు జారీ చేయడం అభినందనీయం. ఇదే సమయంలో ఆస్పత్రిలో రోగులకు వైద్య సేవలు మెరుగుపరచాలి. వైద్య పరీక్షలతోపాటు స్కానింగ్ సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలి.

# బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు భేష్

**చెట్లు కొట్టకుండా,నీటి వనరుల్ని పరిరక్షిస్తూ**
**పర్యావరణహితంగా నివాస సముదాయాలు**
**సింగపూర్‌లో 2గంటలపాటు కాలినడకన ప్రాజెక్టును పరిశీలించిన సీఎం**



కొత్త ఆలోచనలు .. ఆధునికతల కలయికే అమరావతి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉత్తమ విధానాలతో ఏపీకి భవిష్యత్ నగరం నిర్మిస్తున్నామని వెల్లడించారు. సింగపూర్–ఆంధ్రప్రదేశ్ మధ్య సహకారం కొనసాగాలని, ప్రభుత్వాల మధ్య అంతరం తగ్గించడమే పర్యటన ఉద్దేశమని స్పష్టం చేశారు. రెండో రోజు సింగపూర్ పర్యటనలో భాగంగా చంద్రబాబు సోమవారం రెండు గంటల పాటు కాలినడకన బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును పరిశీలించారు. పర్యావరణహితంగా నివాస సముదాయ నిర్మాణంపై ప్రశంసలు కురిపించారు. పదివేల కుటుంబాలు నివాసం ఉండేలా బిడదారి ఎస్టేట్‌ను రూపొందించారు. రాష్ట్రంలో భారీ ఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులను చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలోనే ఈ హౌసింగ్ ప్రాజెక్టు ప్లాన్‌ను చంద్రబాబు బృందం పరిశీలించింది. 'సిటీ ఇన్ ఎ గార్డెన్' పేరుతో నిర్మించిన ఈ ప్రాజెక్టు విశిష్టతలను సింగపూర్ అధికారులు వివరించారు. మొత్తం 250 ఎకరాల్లో నిర్మించారు. ఈ సమయంలో సింగపూర్‌కూ, ఆంధ్రప్రదేశ్‌కూ మధ్య ఉన్న అనుబంధాన్ని అక్కడి అధికారులకు చంద్రబాబు వివరించారు. ఇదే సమయంలో రాజధాని నిర్మాణ ఉద్దేశాన్ని కూడా వెల్లడించారు. సింగపూర్ ప్రభుత్వం ఇప్పటికే మాస్టర్ ప్లాన్ ఇచ్చిందని, రాజధాని నిర్మాణంలో ప్రపంచబ్యాంకూ భాగస్వామి అయిందన్నారు. బిడదారి ఎస్టేట్‌లో గృహ సముదాయాల నిర్మాణం చేపట్టిన విధానాన్ని ఆయనకు సింగపూర్ అధికారులు వివరించారు. చెట్లు తొలగించకుండా సహజ నీటి వనరులు దెబ్బతినకుండా ఇళ్ల నిర్మాణాలను చేపట్టిన విధానం గురించి తెలిపారు. ఆహ్లాదకరంగా గృహాలు ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. పర్యావరణానికి హాని కలిగించకుండా చేపట్టిన ఈ ప్రాజెక్టుకు అయిన వ్యయం గురించి చంద్రబాబు ఆరాతీశారు. శ్మశాన ప్రాంగణాన్ని సుందర పార్కుగా సింగపూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్చడం అద్భుతంగా ఉందని అధికారులను చంద్రబాబు అభినందించారు.

**అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులకు సహకరించండి** అనంతరం సింగపూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, సింగపూర్ కార్పొరేషన్ ఎంటర్‌ప్రైజెస్‌తోపాటు ప్రపంచ బ్యాంకు అధికారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. ఏపీలో అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కావాలని సింగపూర్ హౌసింగ్ అథారిటీని సీఎం కోరారు.

# బియ్యం సిండికేట్ బద్దలైంది!

**రైస్‌మిల్లుల వద్ద పేరుకుపోయిన నిల్వలు**
**ఇతర జిల్లాల నుంచి దిగుమతులు**
**వ్యాపారుల మధ్య పోటీ ధరలు తగ్గించి విక్రయాలు**
**మార్కెట్‌లో సన్న బియ్యం క్వింటాలుకు రూ.600 తగ్గుదల**
**వినియోగదారులకు ఊరట**

సన్నబియ్యం వ్యాపారుల సిండికేట్ బద్దలైంది. విదేశాలకు ఎగుమతి పేరుతో వ్యాపారులు ధరలు పెంచేశారు. రైస్ మిల్లుల వద్ద నిల్వలు పేరుకుపోవడంతో వ్యాపారులు దిగొచ్చారు. ధరలు ఒక్కసారిగా తగ్గించారు. తూర్పు గోదావరి, కృష్ణా, కర్ణాటక ప్రాంతాల నుంచి సన్నబియ్యం దిగుమతి చేసే వ్యాపారులు పశ్చిమపై ఆధారపడుతున్నారు. జిల్లాలోని హోల్‌సేల్, రిటైల్ వ్యాపారుల వద్దకు క్యూ కడుతున్నారు. కిరాణా దుకాణాల్లో సైతం అమ్మకాలు పెంచే ప్రయత్నాలు చేస్తున్నారు. రైస్ మిల్లుల వద్ద బియ్యం నిల్వలు పేరుకు పోవడం, ఇతర జిల్లాల నుంచి దిగుమతులతో వ్యాపారుల సిండికేట్ బద్దలైంది. ధరలను తగ్గించి హోల్‌సేల్ వ్యాపారులతో పాటు రిటైల్ మార్కెట్‌లో విక్రయాలకు తంటాలు పడుతు న్నారు. గతంలో 26 కిలోల బియ్యం ప్యాకెట్ రూ.1600 ధర ఉండగా ప్రస్తుతం మార్కెట్‌లో రూ.1450 ధరకు లభిస్తోంది. రూ.1450 పలికే బ్రాండెడ్ రకాలు రూ.1300 ధరకు తగ్గిపోయా యి. క్వింటాల్‌కు రూ.600 ధర తగ్గింది. వినియో గదారులకు కాస్త ఊరట లభించింది.

**కొద్దిమంది చేతుల్లో సన్న బియ్యం** సన్నబియ్యం వ్యాపారం కొద్దిమంది మిల్లర్ల కబంధ హస్తాల్లో చిక్కుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 40మంది మిల్లర్లు సన్నబియ్యాన్ని విక్రయిస్తు న్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి బియ్యం ఉత్పత్తి చేస్తున్నారు. కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు ఎగుమతి చేస్తుంటారు. వా రంతా సిండికేట్‌గా ధరలను పెంచేశారు. ఒక ప్పుడు రూ.1100 ధరకు విక్రయించే బియ్యాన్ని క్రమంగా రూ.1500 వరకు తీసుకువెళ్లారు. మిల్లుల వద్ద ధాన్యం నిల్వలు పేరుకుపోయా యి. తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి అత్యధికంగా పశ్చిమకు సన్నబియ్యాన్ని దిగుమతి చేస్తుంటారు. జిల్లాలో మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్‌తో ప్రభుత్వానికి బియ్యాన్ని అప్పగిస్తు న్నారు. కస్టమ్ మిల్లింగ్ చేసేవారు ప్రైవేటు ధాన్యం కొనుగోలు చేయకూడదన్న నిబంధనతో జిల్లాలో మిల్లర్లు ప్రభుత్వం కొనుగోలు చేసే ధాన్యంపైనే ఆధారపడుతున్నారు.

# మెగా పీటీఎం.. గిన్నిస్ రికార్డు

సహా మొత్తం 1.5 కోట్ల మంది మెగా పీటీఎంలో భాగస్వామ్యం అయ్యారు.

**ప్రభుత్వ విద్యా వికాసానికి గుర్తింపు: లోకేశ్** మెగా పీటీఎం–2.0 గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించడంపై విద్యాశాఖ మంత్రి లోకేశ్ సంతోషం వ్యక్తం చేశారు. ఇది ఉపాధ్యాయులకు అంకితమని సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానం ఐదో వార్షికోత్సవం జూలై 29కి ఒకరోజు ముందు మెగా పీటీఎం గిన్నిస్ రికార్డు సాధించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచస్థాయి ప్రమాణాలను తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇది గొప్ప ప్రోత్సాహంగా నిలుస్తుందన్నారు. ఈ అరుదైన రికార్డులో భాగస్వామ్యమైన టీచర్లు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విద్యా వికాసానికి, సమ్మిళిత విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం, విద్యాశాఖ చేస్తున్న కృషిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించడం హర్షణీయమన్నారు. మరోవైపు మెగా పీటీఎం గిన్నిస్ రికార్డు సాధించడం ఎనలేని ప్రోత్సాహాన్ని ఇచ్చిందని సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు అన్నారు. మంత్రి లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా ఏపీ మోడల్ విద్యా విధానం కోసం ఒక యజ్ఞంలా పనిచేస్తున్న విద్యాశాఖ, సమగ్రశిక్ష, ఉపాధ్యాయులకు ఇది మరింత ప్రోత్సాహం ఇస్తుందన్నారు.

# ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పిస్తాం




ఆనంద్ స్టాన్లీ, ఎవర్‌వోల్ట్ చైర్మన్ సైమన్ టాన్‌లతో భేటీ అయ్యారు. విమానయాన రంగంలో మెయింటినెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ (ఎంఆర్ఓ) హబ్‌గా ఏపీ అభివృద్ధి చెందడానికి సహకరించాలని ఆనంద్ స్టాన్లీని కోరారు. పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, ఆగ్నేయాసియా మార్కెట్ల నుంచి విమాన సేవల డిమాండ్ పెరుగుతోందని, ఇది ఎంఆర్ఓ సేవలకు పెద్ద క్యాప్టివ్ మార్కెట్‌ను సృష్టించనుందని అభిప్రాయపడ్డారు. భారత్‌లో 850 కంటే ఎక్కువ ఎయిర్‌బస్ విమానాలు ఎగురుతున్నాయని వివరించారు. దక్షిణాసియాలో ఎయిర్‌బస్‌కు డెడికేటెట్ ఎమ్ఆర్ఓ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ మారే అవకాశం ఉందన్నారు. విమానయాన భాగస్వాములకు సమర్థవంతమైన సర్వీసింగ్ సేవల కోసం ఏపీతో కలసి పనిచేయాల్సిందిగా కోరారు. సమగ్ర పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి, సింగపూర్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి సౌకర్యాలను కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని లోకేశ్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని సౌకర్యాలను చూసేందుకు ఒకసారి ఏపీకి రావాలని ఆనంద్ స్టాన్లీని ఆహ్వానించారు.

# ఆగస్టు 2న అన్నదాత-సుఖీభవ నిధులు

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడత నిధులను ఆగస్టు 2న విడుదల చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. షెడ్యూల్ ప్రకారం ఈ ఏప్రిల్–జూలై మధ్య 41.58 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేయాల్సిన నిధుల్ని ఆగస్టు 2న జమ చేస్తామని కేంద్రం ప్రకటించింది. 'సూపర్‌సిక్స్' హామీల అమలులో భాగంగా 'అన్నదాత–సుఖీభవ' పథకం నిధులను కూడా అదేరోజు విడుదల చేస్తామని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. పీఎం కిసాన్ కింద ఏటా రూ.6వేలు ఇస్తుండగా, అన్నదాత–సుఖీభవ కింద రూ.14వేలు ఇస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. వీటిని కేంద్రంతోపాటు మూడు విడతలుగా ఇస్తామని అధికార వర్గాలు తెలిపాయి. దీని ప్రకారం.. ఆగస్టు 2న కేంద్రం రూ.2వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు జమ చేస్తాయని సమాచారం. అయితే కౌలు రైతులకు కేంద్రం పీఎం కిసాన్ నిధులు ఇవ్వడం లేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వమే అన్నదాత–సుఖీభవ కింద రెండు విడతల్లో రూ.20 వేలు చెల్లించాలని నిర్ణయించింది. దీనిలో మొదటి విడతగా వచ్చే అక్టోబరులో రూ.10వేలు చెల్లిస్తామని వ్యవసాయ శాఖ తెలిపింది. ఇప్పటివరకు అన్నదాత–సుఖీభవ పథకం కింద సుమారు 46.64 లక్షల రైతు కుటుంబాలను అర్హులుగా వ్యవసాయ శాఖ గుర్తించింది. ఈ పథకానికి అర్హులైన రైతుల భూ వివరాలను వెబ్‌ల్యాండ్ నుంచి తీసుకుని, అన్నదాత–సుఖీభవ పోర్టల్ ద్వారా గ్రామస్థాయిలో ధ్రువీకరణ చేశారు. భూమి లేని కౌలు రైతులు ఈ పథకం కింద లబ్ధి పొందటానికి కౌలు గుర్తింపు కార్డు పొంది, ఈ–క్రాపులో నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ డిల్లీరావు చెప్పారు. 2025–26లో ఇంతవరకు 5.9లక్షల కౌలు గుర్తింపు కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పథకానికి అర్హత కలిగిన రైతులు ఇంకా ఉంటే గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు స్వీకరించి, అర్హులకు సాయం అందిస్తామని సోమవారం ప్రకటించారు.

# తెలంగాణ సాధనకు జైపాల్‌రెడ్డి ఎనలేని కృషి

రాష్ట్ర సాధన కోసం జైపాల్‌రెడ్డి ఎనలేని కృషి చేశారని రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా సోమవారం నెక్లెసరోడ్డు పీవీ మార్గ్‌లోని ఆయన సమాధి వద్ద పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన కృషితోనే హైదరాబాద్‌కు మెట్రో రైల్ వచ్చిందన్నారు. జైపాల్‌రెడ్డి అంతటి మహనీయుడిని తెలంగాణ మరువదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ముద్దుబిడ్డ, విలువల విఖ్యాతుడు జైపాల్‌రెడ్డి అని, ఆయన చేసిన సేవలు, ఆయన మార్గం అనితర సా?ధ్యమని కొనియాడారు. హరియాణ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి వివేక్ వెంకటస్వామి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు జైపాల్ రెడ్డి సమాధి వద్ద నివాళులర్పించారు.

# టువాస్ పోర్టు నిర్మాణంలో ఏఐ వినియోగం

సింగపూర్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న టువాస్ పోర్టును ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. రెండు గంటలపాటు పోర్టు నిర్మాణాన్ని రాష్ట్ర మంత్రులతో కలసి పరిశీలించారు. ఆసియాలోనే రెండో అతిపెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టు ఇది. ఏపీలో పెద్దఎత్తున తీర ప్రాంతం ఉందని అక్కడి అధికారులకు చంద్రబాబు తెలిపారు. తీరప్రాంతం ఆధారంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలనే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు పెద్దపీట వేస్తున్నామన్నారు. టువాస్ పోర్టు పరిశీలనలో భాగంగా పోర్ట్ ఆఫ్ సింగపూర్ అ?థారిటీ ప్రాంతీయ సీఈవో విన్సెంట్‌తో సీఎం సమావేశమయ్యారు. పోర్టు నిర్మాణం, నిర్వహణ కార్యకలాపాలపై ఆరాతీశారు. పోర్టు కార్యకలాపాల నిర్వహణలో కృత్రిమ మేథ (ఏఐ)లాంటి సాంకేతికాంశాలను ఏవిధంగా వినియోగిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. టువాస్ పోర్టులోని ఏఐతో కూడిన ఆటోమెషన్ వ్యవస్థను చంద్రబాబు బృందం పరిశీలించింది. పోర్టు నిర్మాణానికి అవుతున్న వ్యయం, ఎన్ని విడతలుగా నిర్మిస్తున్నారనేది తెలుసుకున్నారు. మొత్తంగా రూ.1,70 లక్షల కోట్ల వ్యయంతో పోర్టు నిర్మాణం చేపడుతున్నట్టు అధికారులు తెలిపారు. ఏపీలో ప్రతి 50 కిలోమీటర్ల తీరప్రాంతంలో ఓ పోర్టును నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని చంద్రబాబు వెల్లడించారు. ఏపీ పోర్టులను సింగపూర్ భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దే అంశం గురించి అధికారులతో చంద్రబాబు బృందం సమీక్షించింది.



# జన్మభూమి ఋణం తీర్చుకుంటున్న డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి .

## కలుగట్ల గ్రామంలో ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన .

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం, కలుగట్ల గ్రామంలో ఉచిత వైద్య శిబిరంకు విశేషస్పందన లభించింది. నంద్యాల రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి గత 40 ఏళ్లుగా సొంత గ్రామం కలుగట్ల గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలతో జన్మభూమి ఋణం తీర్చుకుంటున్నారు. గత 40 ఏళ్లుగా కలుగట్ల గ్రామంలోని డిగ్రీ, పీజీ విద్యార్థుల తన విద్యాసంస్థలో ఉచిత విద్య అందిస్తున్నారు. తమ సొంత గ్రామమైన కోవెలకుంట్ల మండలం కలుగొట్ల గ్రామంలో ఉచితంగా కంటి, మధుమేహం, బిపి వంటి రోగాల నివారణ కోసం ప్రఖ్యాత డాక్టర్ లను తీసుకొని వచ్చి శిబిరం నిర్వహించారు. ఈ మూడు రోగాలతో ఎంతో మంది బాధ పడుతున్నారని, ప్రభుత్వ, ప్రవైట్ ఆసుపత్రులకు వెళ్లి చెక్ చేసుకోలేని వారికోసం ఉచిత శిబిరం ఏర్పాటు చేశారు. మాటలలో చెప్పలేని సహాయం డాక్టర్ జి. రామకృష్ణారెడ్డితో పాటు ఆయన సతీమణి విజయ కుమారి, కొడుకు, కోడలు హేమంత్ రెడ్డి, ప్రగతి రెడ్డిలు చేస్తున్నారు. నడవలేని రోగులను వారే స్వయంగా డాక్టర్ల దగ్గరికి తీసుకెళ్లి వైద్య సేవలు అందించారు. డాక్టర్లకు వైద్య శిబిరంలో సహాయకులు అవధూత శ్రీకాశిరెడ్డి నాయన భక్త బృందం రోగులకు సేవలు అందించారు. గ్రామ పెద్దలు నాగార్జునరెడ్డి తదితరులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు, అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన భక్త బృందంకు చేతులు ఎత్తి నమస్కారం చేస్తున్నామన్నారు.



# కుందునది పరివాహక ప్రాంతంలో వరదలు నివారించండి.

## రాయలసీమ తాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి.

**నంద్యాల. జూలై 28.పల్లె వెలుగు :** బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి నిప్పుల వాగు ద్వారా మరియు వెలుగోడు రిజర్వాయర్ స్పిల్ వే గేట్లు ఎత్తి గాలేరు ద్వారా కుందు నదికి విడుదల చేసే నీటిని పదివేల క్యూసెక్కులకు మించకుండా నిలుపు చేసి కుందూనది పరీవాహక ప్రాంతంలో వరదలను నివారించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాల సమితి కార్యాలయంలో ఉపాధ్యక్షులు వై యన్ రెడ్డితో కలిసి బొజ్జా మాట్లాడుతూ శ్రీశైలం వెనక జలాల నుండి కృష్ణా జలాలను రాయలసీమ ప్రాజెక్టులకు తీసుకొని పోవడానికి అవసరమైన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కృష్ణా కుడి ప్రధాన కాలువ బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నిర్మాణాలు పూర్తి సామర్థ్యంతో పూర్తి అయినప్పటికీ రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని వినియోగించుకునే నిర్మాణాల పూర్తి చేయకపోవడం మరియు నిర్వహణ పట్ల పాలకుల నిర్లక్ష్యం రాయలసీమకు శాపంగా మారిందని



ఆవేదన వ్యక్తం చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కు 10 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం 22 రోజుల క్రితం మొదలుపెట్టి నేడు 31 వేల క్యూసెక్కుల స్థాయికి పెంచారు. కానీ ఈ రోజుకు కూడా గండికోట, మైలవరం బ్రహ్మ సాగర్ రిజర్వాయర్లకు చుక్క నీరు కూడా చేరలేదు. రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన రిజర్వాయర్లకు 30 టీఎంసీలు నీటిని కూడా తరలించలేక పోయారు. ఇది రాయలసీమ సాగునీటి వ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందనీ ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా అని సూటిగా ప్రశ్నించారు. ఇదే సందర్భంలో బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి విడుదల చేసిన నీటిలో సుమారు 18000 కేసెక్కులు కృష్ణా జలాలు నిప్పుల వాగు, గాలేరు నది ద్వారా కుందునదికి వదలడం వలన కుందూ పరివాహక ప్రాంతంలో సాగు చేసిన పంటలు మునిగి రైతులకు తీవ్ర ఆర్థిక నష్టం జరగడమే గాక నంద్యాల ప్రాంతం వరద ముంపుకు గురవుతుందన్న అధికారుల ప్రకటనతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకులు ఇప్పటికైనా రాయలసీమ అభివృద్ధి పట్ల నిజాయితీతో వ్యవహరించాలని రాయలసీమ సమాజం ఆశిస్తున్నది. గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మతులు చేపట్టడం, నిర్మాణాన్ని పూర్తి చేయడం ద్వారా గోరుకల్లు, గండికోట, మైలవరం రిజర్వాయర్లకు మరియు వెలుగోడు రిజర్వాయర్ నుండి మద్రాసు కాలువ సామర్థ్యం పెంచడం ద్వారా బ్రహ్మసాగర్ కు శ్రీశైలం రిజర్వాయర్ వరద రోజులలో నీటిని నింపి రాయలసీమ అభివృద్ధికి దోహదపడాలని బొజ్జా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

# కుందూ నది పై నూతన బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయలేక చేతులెత్తేసిన కూటమి ప్రభుత్వం. మరియు కూటమి నేతలు.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల జిల్లా కుందూ నది వద్ద నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులు ఎనిమిదేళ్ళుగా కొనసాగుతుండగా, ఇప్పటివరకు పూర్తి కాకపోవడం బాధాకరమని ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ కమిటీ ఖండించింది. ఈ రోజు ఎస్ డి పి ఐ నేతల ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహిస్తూ ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్ డి పి ఐ) నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ కుందూ నది నూతన బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిపి 8 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ పూర్తి చేయకపోవడం అన్యాయమని, ఇది ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వర్షాకాలంలో ప్రజల ప్రాణాలతో ఆటలాడాల్సి వస్తోందని, పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రాణాపాయ స్థితిలో బ్రిడ్జి దాటి వెళ్లాల్సి వస్తోందన్నారు. ముఖ్యంగా గత ఆరు నెలలలోనే పద్మావతి నగర్ నుండి ప్రారంభించిన రోడ్డు పనులు పూర్తి చేసిన ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల నుండి తమ పాత ప్రభుత్వమే మొదలెట్టిన బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకపోవడం బాధ్యతరాహిత్యానికి నిదర్శనమని, నిర్మాణం పూర్తి చేయడం చేతకాకపోతే వెంటనే పాత బ్రిడ్జి పై రాకపోకలను నిషేధించి ప్రజల ప్రాణాలు కాపాడాలని అధికారులను కోరారు. ఎస్ డి పి ఐ అసెంబ్లీ అధ్యక్షులు వి హనీఫ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాగానే ఒక సంవత్సరంలో పూర్తి చేస్తామన్న ఈ టిడిపి నాయకులు సంవత్సరం పూర్తయినా కూడా ఇప్పటివరకు ఒక ఇటుక కూడా అక్కడ పెట్టలేకపోయారని ఇది వారి చేతకానితనానికి ఒక ఉదాహరణ అని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తూ,లేకపోతే బహుళ పరమాణి నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందంటూ హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ నాయకులు




మాజీద్ ఖాన్, ఈశ్వర్ రెడ్డి,హబీబుల్లా, సనావుల్లా, వాహిద్, అజరుద్దీన్,అత్తర్ హుస్సేన్,అబ్దుల్ జలీల్,సుల్తాన్, జమాల్ బాషా, రిజ్వానాలం ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మీడియా సమావేశం.

## స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ రేపు జరగబోయే సదస్సును జయప్రదం చేయండి.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని స్థానిక సాయిబాబా నగర్ భగత్ సింగ్ గ్రంథాలయం నందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పుల్లా నరసింహులు, ప్రజాసంఘాల నాయకులు క్రిస్టియన్ జేఏసీ ఉభయ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ మన్యం జానయ్య, జమాతే ఇస్లామిక్ హింద్ కన్వీనర్ సమ్మద్ , ముస్లిం జేఏసీ నాయకులు ఆబు లైజ్ , రిపబ్లిక్ ఆన్ ఇండియా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ లింగస్వామి , వెల్ఫేర్ పార్టీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అన్సర్ భాషా , డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ , తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆదానితో కుమ్మక్కయి బిగించే స్మార్ట్ మీటర్లను ప్రజలందరూ వ్యతిరేకించాలని ఈ యొక్క స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల ప్రజల మెడలకు ఊరితాళ్లుగా మారుతాయని, స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల ఇంకా ఏ ఏ ఇబ్బందులు ప్రజలు పడతారో, ఈ యొక్క స్మార్ట్ మీటర్ల సమస్యలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే రేపు జరగబోయే సదస్సుకు ప్రజలందరూ హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు, అడ్రస్ శ్రీనివాస సెంటర్ రామకృష్ణ డిగ్రీ కాలేజీ దగ్గర వివేకానంద ఆడిటోరియంలో ఈ యొక్క సదస్సు జరుగుతుందని తెలిపారు, ఈ యొక్క సదస్సుకు ముఖ్య అతిథిగా పట్టణ పౌరుల ప్రజాసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ బాబురావు



హాజరవుతారని వారు తెలిపారు. ముఖ్యంగా దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు బిగించుకోవడంలేదని మన యొక్క ఆంధ్రప్రదేశ్ లోనే స్మార్ట్ మీటర్ల బిగింపు కొనసాగుతుందని వారు తెలిపారు. దేశంలో స్మార్ట్ మీటర్లను అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాయని కానీ మన రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మాత్రమే స్మార్ట్ మీటర్ల బిగింపును సపోర్టు చేస్తూ,స్మార్ట్ మీటర్ల బిగింపును వేగవంతం చేసిందని వారు అన్నారు. ఇదే తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని చెప్పి అదే విధంగా చంద్రబాబు నాయుడు తనయుడు లోకేష్ బాబు అయితే స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి నేనున్నాను మీకు అండగా అంటూ గొప్పలు చెప్పినా తండ్రి కొడుకులు ఇప్పుడు నోరు ఎందుకు ఎత్తడం లేదని వారు ప్రశ్నించారు. అంటే కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేయడానికి అధికారంలోకి రావడానికి మాత్రమే ఆ రోజు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మాట చెప్పిందని వారు అన్నారు. ఇప్పటికైనా స్మార్ట్ మీటర్లను అలాగే పెంచిన విద్యుత్ ఛార్జీలను పూర్తిగా రద్దుచేసి ఆరోజు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. స్మార్ట్ మీట్లను వ్యతిరేకిస్తూ జరగబోయే సదస్సును ప్రజలందరూ జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు,మనోహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవకారులపై మతోన్మాద ఫాసిస్ట్ దాడులను ఎదిరించాలి.

### పిక్కిలి వెంకటేశ్వర్లు.

### జిల్లా కార్యదర్శి సిపిఐ ఎమ్. ఎల్. బరేషన్

**నందికొట్కూరు జూలై 28 పల్లె వెలుగు** సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో నక్సల్బరీ విప్లవ ఉద్యమ నేత అమరజీవి చారు మజుందార్ 53 వర్ధంతి సందర్భంగా బి రామకృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు హాజరై ఉద్యమ నేత అమరజీవి చార్ మంజుదార్ చిత్రప టానికి, విప్లవకారుల అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విప్లవ వేగుచుక్క నక్సల్బరీ ఉద్యమ నేత చారు మజుందారు అని ఆయన ఆశయాలు కొనసాగిస్తామని కార్యకర్తలందరిచే ప్రతిజ్ఞ చేయించారు. మోడీ పాలనలో విప్లవకారుల పైన ప్రజాస్వామ్యం పైన జరుగుతున్న మతోన్మాద ఫాసిస్టు దాడులను ఎదిరించాలని దేశంలో ఆపరేషన్ కగారు పేరుతో ఛత్తీస్గఢ్ అడవుల్లో మావోయిస్టుల పైన నరమేధం కొనసాగిస్తున్నారని ఆదివాసీలను. అంతం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో సిపిఐఎంఎల్ లిబరేషన్ విస్తరిస్తుందని బీహార్ రాష్ట్రంలో 12 మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎంపీలు జార?ండ్లో ఒక ఎమ్మెల్యే గెలిచారని దేశం మొత్తం కూడా బీహార్ వైపు చూస్తుందన్నారు. అందువలన జిల్లాలో నియోజకవర్గాల్లో సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ విస్తరణ కోసం ప్రజా సమస్యల పైన ప్రతి ఒక్కరు పని



చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాటే పోగు స్వమన్న. చెరుకు చర్ల గాబ్రియల్ ఈ భాస్కర్ గౌడ్ ఎస్ మహబూబ్ బాషా ఈ నరసింహ తుడుచర్ల రాజు చిన్న అంకన్న వడ్డే రాజు వి సుధాకర్ మహిళా నాయకురాలు. ఎస్ బిబీ. బి. లక్ష్మీదేవి బి గీతాంజలి ఈ నాగమణి ముత్తు జాబి మద్దమ్మ మల్లమ్మ పాల్గొన్నారు

# శ్రీశైలం డ్యామ్ కు భారీగా వరద ఉధృతి ప్రాజెక్టు 3 గేట్లు 10 అడుగుల మేర ఎత్తివేత



**పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్.....** నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద ఈ సీజన్లో ఇది రెండవసారి శ్రీశైలం ప్రాజెక్టు 3 గేట్లు 10 అడుగుల మేర ఎత్తివేశారు డ్యామ్ గేట్ల పై నుంచి కృష్ణమ్మ నాగార్జునసాగర్ వైపు పరుగులు పెడుతుంది డ్యామ్ 3 రేడియల్ క్రస్ట్ గేటు ద్వారా 80 వేల 784 క్యూసెక్కుల వరదనీరు దిగువ నాగార్జునసాగర్ కు డ్యామ్ అధికారులు విడుదల చేస్తున్నారు అయితే ఎగువ పరీవాహక ప్రాంతాలైన జూరాల నుంచి 1లక్ష 28 వేల 120 క్యూసెక్కుల వరదనీరు సుంకేసుల నుంచి 94 వేల 445 క్యూసెక్కుల వరదనీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది దీనితో వరద ఉధృతి కొనసాగుతుండటంతో జలాశయం 3 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు శ్రీశైలం జలాశయానికి మొత్తంగా ఇన్ ఫ్లోగా 2 లక్ష 22 వేల 565 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 1 లక్ష 47 వేల 195 క్యూసెక్కులుగా ఉంది శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.50 అడుగులగా ఉంది పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 205.0439 టీఎంసీలుగా నమోదైంది శ్రీశైలం కుడి ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి పూర్తిస్థాయిలో కొనసాగుతుంది. ఎగువ పరివాహక ప్రాంతాల నుండి ఇదే విధంగా శ్రీశైల జలాశయానికి వరద కొనసాగితే మరో రెండు ట్రస్ట్ గేట్లు ఎత్తే యోచనలో అధికారులు ఉన్నారు....

## సిద్దాపురం ఎత్తిపోతల పథకానికి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే బుడ్డా

### ప్రాజెక్టులను సర్వనాశనం చేసిన వైసిపి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 28 :** సిద్దాపురం ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేసి రైతుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చమని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం తెలుగు గంగా జలాశయం నుంచి లిఫ్ట్ ద్వారా సిద్దాపురం ఎత్తిపోతల పథకానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నీటిని విడుదల చేశారు. స్టేజి 2 పంప్ హౌస్ నందు ప్రత్యేక పూజలు నిర్వహించి రెండు పంపుల ద్వారా 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. డెలివరీ పాయింట్ వద్ద గంగమ్మకు సారె సమర్పించి బుడ్డా రాజశేఖర్ రెడ్డి జల హారతి ఇచ్చారు. దేవుడు ఆశీస్సులతో ఈ ఏడాది నెల రోజులు ముందుగానే శ్రీశైలం ప్రాజెక్టుతో సహా రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు నిండాయని బుడ్డా అన్నారు. ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం హయాంలో ప్రాజెక్టులను సర్వనాశనం చేశారని, నిర్వహణకు గ్రీసు కూడా ఇవ్వలేదు ఈ అసమర్థులు అని బుడ్డా విమర్శించారు. ఏడాది ఎన్డీఏ పాలనలోనే తెలుగుగంగా సిద్దాపురం చెరువు నిర్వహణకు 9 కోట్ల నిధులు మంజూరు చేసుకున్నామని అన్నారు. సిద్దాపురం ఎత్తిపోతలకు పథకం సాగునీటి కాలువలు, లైనింగ్, హై లెవెల్ కేబుల్, తదితరు వాటికి 86 కోట్లకు అనుమతులు లభించాయని అన్నారు. వైసీపీ సిద్దాపురం ప్రాజెక్టు అడవిని తలపించే విధంగా ఉండేదని, గండి పడితే కూడా స్పందించలేదని, వైసీపీ నాయకులు రైతు సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసారని అన్నారు. సిద్దాపురం ఆయకట్టు రైతులందరికీ సాగునీరు అందిస్తామని సీఎం నారా చంద్రబాబు నాయుడు హామీ మేరకు మరో ఏర్పాటు చేసి మరో 500 ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.



## సీఎస్‌లో 12 వేల ఉద్యోగాల కోత ప్రకటన.. టెక్ కంపెనీతో టచ్‌లో కేంద్రం




టీసీఎస్ ఉద్యోగాల కోత పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ విషయంలో టెక్ కంపెనీతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని తెలిపాయి. టీసీఎస్‌లో భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమవుతున్నట్లు ఆ సంస్థ సీఈవో కె. కృతివాసన్ నిన్న ప్రకటించిన విషయం తెలిసిందే. దాదాపు 12 వేలకు పైగా ఉద్యోగాలను తొలగించేందుకు సంస్థ సన్నాహాలు చేస్తోంది. ఉపాధి వృద్ధి కేంద్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఉద్యోగ ఆధారిత ప్రోత్సాహకాల వంటి కార్యక్రమాలతో ఉద్యోగ అవకాశాలను ఎలా పెంచవచ్చనే దానిపై ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నాయి. నైపుణ్య శిక్షణ, పునఃనైపుణ్య శిక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపాయి. ప్రస్తుత పరిస్థితిని ఐటీ మంత్రిత్వ శాఖ నిశితంగా పరిశీలిస్తోందని తెలుస్తోంది. ఉద్యోగాల కోత అంశంపై టీసీఎస్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలను గుర్తించేందుకు లోతుగా అధ్యయనం చేస్తోందని తెలుస్తోంది.

# అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి





## లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు...సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ లాగిన్ లో వారం రోజుల నుండి, డిఎస్డిఓ లాగిన్ లో 13 రోజుల నుండి అర్జీలు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు లాగిన్ లో 11 రోజుల నుండి, కర్నూలు అర్బన్ తహసిల్దార్ లాగిన్ లో వారం రోజుల నుండి 1 అర్జీ, ఆదోని సబ్ రిజిస్ట్రార్ లాగిన్ లో వారం రోజుల నుండి అర్జీలు చూడకుండా పెండింగ్ లో ఉన్నాయన్నారు..లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 13, పత్తికొండ ఆర్డీఓ వద్ద 6, కర్నూలు ఆర్డీఓ వద్ద 7, సర్వే ఏడి, డీఎస్డీవో, కర్నూల్ మున్సిపల్ కమిషనర్, డిఆర్డిఏ పిడి, హౌసింగ్ పీడీ, మెప్మా పీడి, ఇరిగేషన్ ఎస్ఈ , వక్ఫ్ బోర్డు ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే అర్జీలు రీ ఓపెన్ లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

**విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది** విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు.. అందులో భాగంగానే పరిపూర్ణ అధ్యయన సాధనంతో పూర్తిగా మాట్లాడే పాకెట్ లైబ్రరీ (డైసీ మెషిన్) ను ఈరోజు 3 విద్యార్థులకు ఇవ్వడం జరిగిందన్నారు.. విద్యార్థులు డైసీ మెషిన్ ను వినియోగించుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఓల్డ్ లెక్చరర్ హాల్ లో

# ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం






**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఓల్డ్ లెక్చరర్ హాల్ లో జూలై 28న జరుపుకునే ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం, తీవ్రమైన కాలేయ వ్యాధి మరియు క్యాన్సర్‌కు కారణమయ్యే కాలేయం యొక్క వాపు అయిన వైరల్ హెపటైటిస్ గురించి వైద్యులతో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆసుపత్రికి ఫైనల్ ఇయర్ పీజీలకు 300 మంది వైద్యులకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆసుపత్రిలోని రెండవ డోస్ ఒక నెల తర్వాత ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. కేఎంసి ఇంచార్జ్ ప్రిన్సిపల్, డాక్టర్ హరిచరణ్ మాట్లాడుతూః హెపటైటిస్ అనేది కాలేయానికి సంబంధించిన వ్యాధి ఇది సాధారణంగా వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల వస్తుంది కొన్నిసార్లు ఇతర కారణాలు కూడా ఉండొచ్చు అని అన్నారు. వైరల్ హెపటైటిస్ ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఇది కాలేయ వాపుకు కారణమవుతుంది తీవ్రమైన కాలేయ సంబంధిత వ్యాధులు మరియు కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది అని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, %×/జ జూ=మీా%, డా.వెంకటరమణ, ఎస్ పి ఎం డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి, డా.సుధా కుమారి, కేఎంసీ వైస్ ప్రిన్సిపల్, సిందియా శుభప్రద, గ్యాస్ట్రోఎంటరాలజీ హెచ్ ఓ డి, డా.మోహన్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం



**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 104 ఫిర్యాదులు.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.**

**ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులు మోసపోకండి... పోటి పరీక్షల ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయి.**

**డబ్బులు ఇస్తే ఉద్యోగాలు ఇస్తామని చెప్పే వ్యక్తులను ఎవ్వరిని నమ్మవద్దు... మోసపోవద్దు .. జిల్లా ఎస్పీ.**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 104 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) తన కుమారుడు తన బాగోగులు చూడడం లేదని కర్నూలు , ఇందిరా గాంధీ నగర్ కు చెందిన రంగలక్ష్మమ్మ ఫిర్యాదు చేశారు. 2) కర్నూలుకు చెందిన వీరస్వామి నా పిల్లలకు ఉద్యోగాలు ఇప్పిస్తానని రూ. 8 లక్షలు, 5 తులాల బంగారం తీసుకొని మోసం చేశాడని కర్నూలు , రాధక్రిష్ణ వీధికి చెందిన వి. నాగరాజు ఫిర్యాదు చేశారు. 3) కర్నూలుకు చెందిన హేపెప్సీబా సునీలా కరుణా సాగర్ , ఎలిజెబెత్ లు పాస్టర్ లుగా పని చేస్తున్నారు. మార్కెట్ మాస్టర్ అనే యాప్ లో %ఎ%6 మేనేజర్లు గా పనిచేస్తున్నామని లక్షలలో డిపాజిట్ ఉందని, వాళ్ళు ఇవ్వకుంటే మేము ఇస్తామని , మీ డబ్బులు ఎక్కడికి పోవూ నమ్మండి, డబ్బులు బాగా వస్తాయని ఎక్కువ మందిని ఈ యాప్ లో చేర్పిస్తే వాళ్లతో పాటు మీకు కూడా రెట్టింపు కమిషన్ లు, బోనస్ లు వస్తాయని నమ్మించారు. ఎక్కువగా అమాయక మహిళలను లక్ష్యంగా చేసుకుని గ్రూపు లు చేసి ప్రతి ఆదివారం జూమ్ మీటింగ్ తీసుకుంటూ 578 మంది నుండి రూ. 4 కోట్ల వరకు మోసం చేసి తీసుకున్నారు. డబ్బులు ఇవ్వకుండా మార్కెట్ మాస్టర్ అనే యాప్ బ్లాక్ అయిందని, మీతో పాటు మమ్మల్ని మోసం చేశారని నష్టపోయామని మమ్మల్ని మోసం చేస్తున్నారని కర్నూలుకు చెందిన కళ్యాణి, గౌతమి, రాజేశ్వరి, పద్మ,పద్మావతి , నాగరాజు, విజయభాస్కర్ , తాయన్న పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు. 4) నా పొలానికి రస్తా వదలకుండా రైతు గొల్ల నాగప్ప అడ్డుపడుతున్నాడని రస్తా విషయంలో తనకు న్యాయం చేయాలని కోడుమూరు మండలం, వర్కూరు గ్రామానికి చెందిన జి. రాముడు ఫిర్యాదు చేశారు. 5) వెల్దుర్తికి చెందిన ప్రశాంత్ బాబు ఢిల్లిలో అనురాగ్ అనే వ్యక్తితో తనకు పరిచయాలు ఉన్నాయని , రైల్వే డిపార్ట్ మెంట్ లో కేడర్ కోర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి అందుకోసం ఇంటర్వ్యూ ఉంటుందని రూ. 12 లక్షల 50 వేలు తీసుకొని నన్ను మోసం చేశాడని కర్నూలు, శ్రీనగర్ కాలనీకి చెందిన రవిబాబు ఫిర్యాదు చేశారు. 6) పంచలింగాల దగ్గర ఉన్న నా వ్యవసాయ భూమిలో ఫారెస్టు వారు గాని లేదా నా అనుమతి గానీ లేకుండా 10 టేకు చెట్లను జెసిబితో ఎలక్ట్రిసిటి డిపార్ట్ మెంట్ వారు తొలగించారని వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కర్నూలు మండలం, పంచలింగాల గ్రామం కు చెందిన మాధవరాజు ఫిర్యాదు చేశారు. 7) బి.టెక్ చేసిన తనకు హైదరాబాద్ కు చెందిన షణ్ముక్ సుదర్శన్ అనే వ్యక్తి కన్సల్టెన్సీ పేరుతో గచ్చిబౌలిలో ఐటి సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 4 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, జోహారాపురం కు చెందిన గుణశేఖర్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సీఐ లు పాల్గొన్నారు.



# కుక్కల నివారణలో అధికారుల వైఫల్యం

## 20 గ్రామాలలో ఇదే పరిస్థితి




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 28:** గ్రామాలలో కుక్కల బెడదను నివారించడంలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమవుతూ ఉంది. ఈ విషయంలో అధికారుల వద్ద ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోతూ ఉంది. ప్రజలతోపాటు అధికారులు సైతం కుక్కల బెడదను నివారించాలని కోరుకుంటూ ఉన్నారు. నిన్నటికి నిన్న బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో వైద్యాధికారి భావనారెడ్డి సైతం కుక్కల ప్రస్తావనను సభ దృష్టికి తెచ్చారు. కుక్క కాటుకు గురైన బాధితులు ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రావడం సర్వసాధారణంగా మారింది. బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలతో పాటు, గిరిజన ప్రాంతంలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్యం పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు కూడ కుక్కల కాటుకు గురి అవుతున్న బాధితులు అధికంగా ఉన్నారు. మండలములోని దాదాపు 20 గ్రామాలలో ఇలాంటి పరిస్థితులే నెలకొని ఉన్నాయి. పరిస్థితిలు ఇదేవిధంగా ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వ్యాక్సిన్ కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. కుక్కల కాటుకు గురై ప్రజలు పసిపిల్లలు సైతం అవస్థలు పడుతున్నారని ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం శూన్యం. కుక్కలను నిర్మూలించడంలోనూ నివారించడంలోనూ పంచాయతీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు వినవస్తున్నాయి. కుక్కల నివారణ విషయంలో తాము చర్యలు తీసుకుంటే జంతు సంరక్షణ చట్టం కింద తమపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్న దాన్ని సాకుగా చూపుతూ పంచాయతీ కార్యదర్శులు తెలివిగా తప్పుకుంటున్నారు. ఈ విషయంలో సాకులను పక్కనపెట్టి పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.

# ఆదివారాలలో అర్బన్ హెల్త్ వైద్యులు, సిబ్బందిని ఉండే విధంగా చూడాలి.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇంచార్జ్ డిఎంహెచ్ఓ రఘునాథ్ వినతి పత్రం.



**ఆదోని పల్లె వెలుగు జూలై 28** ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్ మాట్లాడుతూఆదోని పట్టణంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్లలో ఆదివారం సెలవు ఉండే విధంగా అర్బన్ హెల్త్ కేంద్రాలు దర్శనమిస్తున్నాయి. దీంతో అక్కడి పేద, మధ్యతరగతి ప్రజలు ఆదివారం అర్బన్ హెల్త్ కేంద్రాలలో సరైన వైద్యం అందడం లేదు. వైద్యం కొరకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రావాల్సిన పరిస్థితి ఉంది. అర్బన్ హెల్త్ కేంద్రాలలో కేవలం ఒకరు లేదా ఇద్దరు సిబ్బంది మాత్రమే ఉంటున్నారు. దీంతో పేద ప్రజలకు వైద్యం అందే పరిస్థితి లేదు. కావున అధికారుల వెంటనే స్పందించి అర్బన్ హెల్త్ కేంద్రాలలో ఆదివారము కూడా వైద్యులు,వైద్య సిబ్బంది ఉండేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# జాయింట్ అజమాయిషీ

## ఈ- పంట నమోదు ఖరీఫ్ నమోదు..



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** గడివేముల గ్రామంలో జాయింట్ అజమాయిషీ ఈ - పంట నమోదు ఖరీఫ్ 2025 ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి వెంకట రమణ, మండల వ్యవసాయ అధికారి జీకే . పవన్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు మోహన్ ,సతీష్, గ్రామ రెవెన్యూ అధికారులు ప్రసాధు నాయుడు, వెంకట కృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు విజయ్ రాజు, తలారి %ఖ%. శ్రీనివాసులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు. జాయింట్ అజమాయిషీ ఈ - పంట నమోదు లో అగ్రికల్చర్ సిబ్బంది ప్రతి సర్వే నంబర్ కు వెళ్లి ఈ - పంట యాప్ నందు పంట నమోదు చేయాలి. ఆగస్టు 2025 లోపు పంట నమోదు పూర్తి చేయాలి. అదేవిదంగా ఈ - పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలైన పంట నష్ట పరిహారం, పంట బీమా, సున్నా వడ్డీ, పంట కొనుగోలు అందుతాయి. అందుకు రైతులందరూ తప్పకుండా పంట నమోదు చేసుకోవాలి. అలాగే గడివేముల మండలంలో కౌలు చేస్తున్న రైతులు తప్పకుండా కౌలు రైతు కార్డులు గ్రామ రెవెన్యూ అధికారుల నుండి తీసుకోవాలి. అప్పుడే వారికి కూడా ప్రభుత్వ పథకాలు అందుతాయని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత ు కృష్ణాష్టమి ఊరేగింపు విశిష్టత.

## త్రైత్ర సిద్ధాంతం -ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మిడుతూరు కమిటీ అధ్యక్షులు కె. రామ చంద్రుడు.

**బేతంచెర్ల జులై 28 ( పల్లె వెలుగు ).** త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో సోమవారం త్రైతసిద్ధాంత ప్రబోధసేవాసమితి ఇందూజ్ఞానవేదిక మిద్తూరు కమిటి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, బేతంచర్ల మండలం లోని సిమెంట్ నగర్ గ్రామంలో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము నిర్వహించడం జరిగినది.లిశ్రీకృష్ణ భగవానుడి కి మాత్రమే ఊరేగింపు చేయాలి. దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము.అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు,ఆయనను మాత్రమే అందరూ దైవం గా గుర్తించాలని, ఊరి లోని వారందరికీ తెలియ పరచుటకు ఈ ఊరు ఊరేగింపు కార్యక్రమం చేయడం జరుగుతుంది అని, పూర్వం శ్రీ కృష్ణాష్టమి 11 రోజుల పాటు చేసేవారు చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారు. అని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. (శ్రీ కృష్ణ పరమాత్మ ఊరేగింపు చేసిన గ్రామంలో ప్రకృతి వైపరీత్యాలు, రోగ బాధలు ప్రజలకు ఉండవు అని పూర్వం పెద్దలనెడివారు.)

# కళాశాల దగ్గర్లో వసతి గృహం ఏర్పాటు చేయాలి.






**డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బాలికల కళాశాల విద్యార్థులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది.**

ఆదోని పల్లె వెలుగు జూలై 28 ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ ఆదోని పట్టణం లో ఉన్నటువంటి బాలికల కళాశాల ఆవరణలోనే వసతి గృహం ఏర్పాటు చేయాలని డి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము.అలాగే బాలికల కళాశాల విద్యార్థులు కళాశాల నుండి హాస్టల్ కు వెళ్లాలంటే రాను పోను రెండు కిలోమీటర్ల అవుతుంది.కళాశాల విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది.గతంలో అధికారులకు తెలియజేసినా ఇప్పటివరకు పట్టించుకోలేదు.కనీసం ఇప్పటికైనా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే బాలికల కళాశాలకు దగ్గర్లోనే హాస్టల్ భవనం ఏర్పాటు చేయాలని, కోరుతున్నాము.అలాగే రాష్ట్ర ప్రభుత్వం పి ఫోర్ ద్వారా హాస్టల్స్ ను అభివృద్ధి చేస్తామని ప్రకటించడం సరికాదని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాము.పి-4 తో ఇవి ప్రైవేట్ పరమవ్వడం కానీ మూసివేతకు గానీ దారి తీస్తాయని, అటువంటి ఆలోచనను విరమించుకోవాలని పి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం గా డిమాండ్ చేస్తున్నాము.ఇప్పటికే రాష్ట్రంలో వసతి గృహ సమస్యలు చాలా చోట్ల ఉన్నాయి.ఇప్పటివరకు కొనసాగుతున్న ప్రభుత్వ వసతి గృహాలను పి-4 ద్వారా అభివృద్ధి పేరుతో ప్రైవేట్ పరం చేస్తే పెద్ద ఎత్తున విద్యార్థులంతా సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు దిగేందుకు సిద్ధమవుతామని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా మరొక్కసారి అధికారులకు తెలియజేస్తా ఉన్నాము.

## ట్రాఫిక్ సమస్య తీరాలంటే మాస్టర్ ప్లాన్ అమలు చేయాలి

**మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్.**



ఆదోని పల్లె వెలుగు జూలై 28 ఈరోజు ఆదోనిలో నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి 167 యొక్క బైపాస్ ను పరిశీలించడానికి మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్, పనులు జరుగుతున్న స్థలానికి వెళ్లడం జరిగింది.ఆదోనిలో నిర్మిస్తున్న నూతన బైపాస్ వల్ల కేవలం 10 లేక 20 శాతం మాత్రమే ట్రాఫిక్ సమస్య తీరుతుంది, మిగతా 80 శాతం ట్రాఫిక్ సమస్య తీరాలంటే ఖచ్చితంగా ఆదోనిలో మాస్టర్ ప్లాన్ అమలు చేసి రోడ్ల వెడల్పు చేయాల్సిందే. అందుకు భిన్నంగా మాస్టర్ ప్లాన్ బాధ్యత నుంచి తప్పించుకునేందుకు ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి బైపాస్ పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తీరిపోతాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. కాబట్టి నిజాయితీగా ఎమ్మెల్యే పార్థసారధి ఆదోనిలో రోడ్ల విస్తరణ కోసం పూనుకోవాలని ఇది మీరు ఇచ్చిన ఎలక్షన్ హామీ అని ఎంహెచ్పీఎస్ తరఫున ఆయనకు గుర్తు చేస్తున్నాము. అదేవిధంగా బైపాస్ నాణ్యత లేకపోతే ప్రభుత్వం బిల్లు మంజూరు చేయరాదని డిమాండ్ చేస్తున్నాము. నిర్మాణం నాసిరకమైతే బిల్లులు మంజూరు కాకుండా కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఎమ్.హెచ్.పి.యస్.తరపున లేఖ రాస్తామని హెచ్చరిస్తున్నాము. ప్రస్తుత జాతీయ రహదారి 167 బైపాస్ పూర్తి కావడం వల్ల కేవలం భారీ వాహనాలు, మెయిన్ రోడ్డు నుంచి వెళ్లే వాహనాలు మాత్రమే ఆదోని బయటనుంచి వెళ్ళిపోతాయి తప్ప ఆదోనిలో ఉన్నటువంటి రద్దీ ప్రాంతాలైన మార్కెట్ ,షాపింగ్ రోడ్లు అన్నీ రద్దీగానే ఉంటాయి కాబట్టి అక్కడ ట్రాఫిక్ సమస్య తీర్చడానికి రోడ్ల విస్తరణ మాత్రమే మార్గం తప్ప మరోటి కాదని మనవి చేసుకుంటున్నాము. కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ మరియు సలహాదారులు నరేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 86 ఫిర్యాదులు.

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం.**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.**

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 27-07-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 86 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

**ఫిర్యాదులలో కొన్ని.** 1). నంద్యాల జిల్లా చిన్న భోదనం గ్రామం చాగలమర్రి మండలం కు చెందిన దావీదు కి మేము ముగ్గురం సంతానం నాకు తెలియకుండా నాకు రావలసిన భూమిని మా తమ్ముడు రెవెన్యూ రికార్డు నందు ఎక్కించుకొని పట్టాదారు పాస్ పుస్తకం పొందాలని సదరు భూమిని వేరే వ్యక్తికి కౌలుకిచ్చి నన్ను పొలంలోకి వెళ్లకుండా చేస్తున్నాడని నాకు న్యాయం చేయండని చిన్న బోధనం గ్రామానికి చెందిన సుబ్బరాయుడు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).నా పేరు రవికుమార్ నేను డ్రైవర్ గా పనిచేయుచున్నాను. నాకు ఏపీ 21 ఏ క్యూ 7070 నంబర్ గల కారు ఉంది. నంద్యాల పట్టణంలోని చామకాల్వ వద్ద ఉన్న ట్రావెల్ ఆఫీస్ లో చెన్నకేశవులు అనే వ్యక్తి పరిచయం కావడం జరిగింది. నేను నీ కారు కొంటాను అని ట్రైల్ రన్ చేస్తాను అని కారు తీసుకుని వెళ్లి ఇప్పటివరకు కారు ఇవ్వకుండా ఉన్నాడు. నాయందు దయ ఉంచి నాకు కారు తిరిగి ఇప్పించి నాకు న్యాయం చెయ్యండని రవికుమార్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులపై త్వరగా పరిష్కరించి ఫిర్యాదుదారులకు న్యాయం చేస్తామని ఎస్పీ తెలిపారు.



## రెగ్యులర్ సచివాలయ ఉద్యోగులను నియమించాలి.

**సిపిఎం ఆదోని పట్టణ కమిటీ సభ్యులు.**



ఆదోని పల్లె వెలుగు జూలై 28 ఆదోని పట్టణంలో ప్రజలకు చేరువగా ఉంటున్న సచివాలయాలలో రెగ్యులర్ ఉద్యోగులను నియమించాలని సిపిఎం ఆదోని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణ సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, ముక్కన్న, తిప్పన్న, పట్టణ కమిటీ సభ్యులు వెంకటేష్, వీరేష్, కృష్ణమూర్తి, నాగరాజు, వెంకటేశులు, శ్రీనివాసులు తదితరులు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం వీరు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న సచివాలయాలలో ఈ మధ్యకాలంలో జరిగిన బదిలి లలో ఎక్కువ భాగంగా వేరే ప్రాంతాలకు వెళ్లడం జరిగింది. దీంతో ఇన్చార్జిలతో సచివాలయాలు ఉంటున్నాయి కొన్ని సచివాలయాలలో అయితే కేవలం ముగ్గురు,లేదా నలుగురు మాత్రమే ఉద్యోగస్తులు ఉంటున్నారని వారు తెలిపారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో పూర్తిగా నిర్లక్ష్యం ఉంటుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం లాంటి పథకాలు సచివాలయంలో సాంకేతిక సమస్యలు పరిష్కారం గాక తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. విద్యార్థులకు కుల, ఆదాయ సర్టిఫికెట్లు ఇవ్వడంలో, కొత్త రేషన్ కార్డులు, కార్డులలో పేర్లు మార్పులు,చేర్పులు చేయించుకోవడంలో, ప్రభుత్వం పేదలకు ఇస్తామంటున్న ఇంటి స్థలాల అర్జీలను విచారించి ఆన్లైన్ చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం ఉందని వారు తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే ఇంటి, నీటి పన్నులు వసూలు చేయడంలో కూడా ఆటంకంగా ఉంది. కావున అన్ని సచివాలయాలకు రెక్కులర్ ఉద్యోగులను నియమించాలని వారు కోరారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి వారం చివరిలోపు పూర్తిస్థాయిలో సచివాలయ రెగ్యులర్ ఉద్యోగులను నియమిస్తామని వారు తెలియజేశారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించండి




ఆదోని పల్లె వెలుగు జూలై 28 ఈరోజు పిడిఎస్ఓ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం.పిడిఎస్ఓ రాష్ట్ర నాయకుడు కె. తిరుమలేష్ మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఫీజు రీయింబర్స్మెంట్లను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం రూ.6,400 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి పడిందని, దీంతో తల్లిదండ్రులు ఫీజులు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రెండు నెలలు గడుస్తున్నా డిగ్రీ అడ్మిషన్లను ప్రభుత్వం నిర్వహించకుండా నిర్లక్ష్యం వహిస్తోందని, ఇది విద్యార్థులను ప్రైవేటు కళాశాలల వైపు నెట్టే ప్రయత్నమని ఆయన విమర్శించారు. నూతన విద్యా విధానం-2020 విద్యారంగాన్ని అస్తవ్యస్తం చేసిందని, నాణ్యతా ప్రమాణాలు పడిపోయేలా, శాస్త్రీయ భావాలను, చరిత్రను వక్రీకరిస్తూ సిలబస్ రూపొందించారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాలయాల్లో ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయకపోవడంతో విద్యాబోధన నాణ్యత దెబ్బతింటోందన్నారు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఖాళీలను తక్షణం భర్తీ చేయాలని కోరారు.పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు, స్కాలర్షిప్లను పెంచాలని, 30 ఏళ్ల క్రితం నిర్మించిన సంక్షేమ హాస్టళ్ల భవనాలు వర్షాకాలంలో శిథిలమవుతున్నాయని, మరమ్మతులు సరిపోవని, అన్ని హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ జిల్లా నాయకులు సురేంద్ర,శివ, రాజేష్ ఇమ్రాన్ కార్యకర్తలు మల్లీ , స్వామి సమర్థ, రాజు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యారంగ సమస్యల పరిష్కారానికి పిడిఎస్ఓ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల చేయాలి.**

**డిగ్రీ విద్యార్థుల అడ్మిషన్లు, కళాశాలల సమస్యల పరిష్కరించాలి.**




## కమిషనర్‌ను కలిసిన కెపియస్ అధినేత శ్రీహర్ష



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్‌ను కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కమిషనర్‌కి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నగరాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని శ్రీహర్ష పేర్కొన్నారు

# మానవసేవే మాధవసేవ

**76కుటుంబాలను దత్తత తీసుకున్న కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ.**

ఆదోని పల్లె వెలుగు జూలై 28 ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 కార్యక్రమాన్ని సచివాలయంలో వార్డు ప్రజలతో కలిసి సచివాలయం అడ్మిన్ నాగబాబు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ మా 35వ వార్డులో 106కుటుంబాలు బంగారు కుటుంబాలు ఉన్నట్లు ప్రభుత్వ సర్వేలు గుర్తించడం జరిగిందని అందులో మా సచివాలయ సిబ్బంది మరియు పరుశురాం అనే బిజెపి నాయకులు కలిసి 28 కుటుంబాలను దత్తత తీసుకున్నారని మిగిలిన 78కుటుంబాలను కౌన్సిలర్ లలితమ్మ దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు.78 కుటుంబాలకు సంభంధిచి అత్యవసర సమస్యలు ఏమున్నాయో ప్రతి ఇంటికి వెళ్ళి తెలుసుకుంటానని, వారి సమస్యల పరిష్కారానికి నేను తప్పకుండా కృషి చేస్తానని తెలిపారు.అలాగే ఆదోని నియోజకవర్గములో బాధ్యత గల ప్రతి పౌరుడు ఒకటి రెండు కుటుంబాలను దత్తత తీసుకుని ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాలకు అండగా నిలబడాలని కౌన్సిలర్ లలితమ్మ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో సచివాలయ సిబ్బంది గౌసియా,అపర్ణ, రాజేశ్వరి, హైమవతి,శ్రీనివాసులు,ప్రశాంత్,ఖాజాభి, హరిప్రసాద్, బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ, పరుశురాం, స్వయం ప్రభ, యశోద మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి సుపరిపాలన

ఆదోని పల్లె వెలుగు జూలై 28 సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆదోని పట్టణంలోని 3 వార్డు చిన్న శక్తి గుడి ఏరియా నందు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు ఆధ్వరంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏసీ శ్రీకాంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం, నియోజకవర్గంలో గత ఏడాదిగా చేస్తున్న అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాల గురించి స్థానిక ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకుంటూ కరపత్రాలను అందించారు. ప్రజలు వివరించిన స్థానిక సమస్యలను తాగునీటి డ్రైనేజీ సమస్య ఉందని త్వరగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, రామస్వామి,శేక్షావలి,రంగ యాదవ్, వెంకట రాముదు మరియు క్లస్టర్, యూనిట్, బూత్, కేఎస్ఎస్ సభ్యులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు.



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని గ్రామాల్లో నాగుల చవితి వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో సోమవారం ఘనంగా నిర్వహించారు.నాగుల చవితిన పుట్టలో పాలు పోస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం. సౌభాగ్యానికి, సంతానప్రాప్తికి సర్పపూజ చేయడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. కుజ, రాహుదోషాలున్నవారు, సాంసారిక బాధలున్నవారికి శుభం కలుగుతుందనే నమ్మకం.రెండు రోజులపాటు జరిగే ఈ నాగుల చవితి పండుగను తొలి రోజు మట్టి పుట్టల వద్ద ,నాగదేవతల విగ్రహాలకు నువ్వుల పిండి, చలిపిండి, పెసర బేడలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం మొక్కలు చెల్లించుకున్నారు. భక్తుల సందడితో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# డప్పు కళాకారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**డప్పు కళాకారులకు పెన్షన్ ఆన్ లైన్ విడుదల చేయాలి:ఏపీడికెఎస్.జిల్లాకార్యదర్శి బి కరుణాకర్. మండల గౌరవ అధ్యక్షుడు జే.మోహన్**



గూడూరు పల్లెవెలుగు జూలై డప్పు కళాకారుల సమస్యలు వెంటనే పరిష్కరించి,డప్పు కళాకారుల పెన్షన్ ఆన్లైన్ ను వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి బి.కరుణాకర్, మండల గౌరవ అధ్యక్షులు జే,మోహన్ లు డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు మండల కేంద్రంలోని సిఐటియు మండల కార్యాలయంలోడప్పు కళాకారుల సమావేశం సంఘం మండల కార్యదర్శి బూడిదిపాడు నాగరాజుఅధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి బి. కరుణాకర్, గూడూరు డప్పు కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు జే, మోహన్ లు పాల్గొన్నారు ఈసమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం రోజులు పూర్తి చేసుకున్నా నేటికి డప్పు కళాకారుల పెన్షన్ ఆన్లైన్ ను విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. వెంటనే పెన్షన్ ఆన్లైన్ ను విడుదల చేయడంతో పాటు పెన్షన్ నమోదు వయసును 45 సంవత్సరాలకు తగ్గించాలన్నారు. తరతరాలుగా అంటరానితనాన్ని అవమానాన్ని భరిస్తూ సమాజమంతటికి ఉపయోగపడే సాంప్రదాయకళగా ఉన్న డప్పు కళ పెన్షన్ ను 7 వేలకు పెంచాలన్నారు. అలాగే మూడు సెంట్ల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలని అలాగే ప్రతి డప్పు కళాకారునికి అర్హులైన ప్రతి డప్పు కళాకారునికి డప్పు గజ్జలు డ్రస్సు ప్రభుత్వమే ఇవ్వాలని, అలాగే డప్పు కళాకారులకు ఆరోగ్య భీమా వర్తింపజేయాలని, బస్సు ప్రయాణాల్లో రాయతీలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇన్చార్జి ఎంపీడీవో మధులత సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డప్పు కళాకారుల సమస్యలు వివరించగా స్పందించిన ఇన్చార్జి ఎంపీడీవో గారు మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కార దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మరో దఫా ఆగస్టు 5న జరిగే మండల డప్పు కళాకారుల జనరల్ బాడీ సమావేశానికి డప్పు కళాకారులంతా అత్యధిక సంఖ్యలో హాజరై డిమాండ్ల సాధనలో భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో డప్పు కళాకారుల సంఘం మండల నాయకులు భగవంతు,గూడూరు ఏసేపు, తిమ్మప్ప, గుడిపాడు నాగరాజు, వెంకటేశ్వర్లు, సనగండ్ల శేషన్న, బుడ్డన్న, రత్నమయ్య, జూలకల్లు ప్రభుదాసు, ప్రకాశం, బూడిదపాడు సురేష్, గుడిపాడు సుధాకర్ వీరితోపాటు మరో 20 మంది డప్పు కళాకారులు పాల్గొన్నారు

# ప్రజలను పదేపదే తిప్పుకోవద్దు





**చట్టపరిధిలో సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలి**
**చిన్నపాటి పత్రాలకు, పనులకు చరవాణి వినియోగించాలి**
**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 23 అర్జీలు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగర నలుమూలల నుండి నగరపాలక కార్యాలయానికి వచ్చే ప్రజలను పదేపదే తిప్పుకోవద్దని, ఏవైనా చిన్నపాటి పత్రాలు, పనుల కోసం చరవాణి వినియోగించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. చట్టపరిధికి లోబడి సమస్యను పరిష్కరించాలని, అందుకు విరుద్ధంగా ఏవైనా ఉంటే అర్జీదారుడికి స్పష్టంగా వివరించాలని సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి 23 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, లీల ప్రసాద్, మనోహర్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, టిపిఆర్ఓలు వెంకటలక్ష్మి, శ్రీనివాసులు , పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన విన్నపాల్లో కొన్ని..** 1. 39వ వార్డు స్టాంటన్‌పురం నందు మురుగు నీరు నేరుగా కెసి కెనాల్‌లో కలవడం ద్వారా అపరిశుభ్ర వాతావరణం ఏర్పడుతుందని ఆర్పియస్ఎఫ్ ప్రతినిధులు లక్ష్మిప్రశాంత్, దివాకర్ కోరారు. 2. 12వ వార్డు వడ్డేగిరి నందు అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ కాలువను పూర్తి చేయాలని సిపిఎం పార్టీ ప్రతినిధులు వేణుగోపాల్, మన్సూర్, సంజన్న కోరారు.

3. ఎఫ్‌సిఐ కాలనీ -1, శ్రీశైల దేవస్థాన ఉద్యోగుల కాలనీ నందు డ్రైనేజీ కాలువలు, రహదారులు నిర్మించాలని స్థానికులు వెంకటరాముడు, మద్దిలేటి, తదితరులు కోరారు. 4. సాయి గణేష్ నగర్, మారుతి గ్రీన్ సిటీ ప్రాంతాల ప్రధాన రహదారిని నిర్మించాలని స్థానికులు శ్రీధర్ రెడ్డి, ఎం.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. 5. 35వ వార్డు గోవర్ధన్ నగర్ నందు చెత్తకుప్పలు తొలగించాలని, రహదారి నిర్మించాలని సిపిఎం ప్రతినిధులు అక్బర్ బాష, లక్ష్మమ్మ తదితరులు కోరారు.

# ఎర్రగుంట్లలో మంత్రి ఫరూక్, ఎమ్మెల్యే బుడ్డా!



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 28: రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సోమవారం సాయంత్రం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలో పర్యటించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని మంత్రి ఫరూక్ తో పాటు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఎర్రగుంట్ల గ్రామాన్ని సందర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో అమలు అవుతున్న పథకాలను గురించి ప్రజలకు వివరించారు. తల్లికి వందనం, వృద్ధాప్య పింఛన్లు, మహిళలకు గ్యాస్ సిలిండర్లు లాంటి పథకాలన్నీ అమలు చేస్తున్నామని ప్రజలకు వివరించారు. గత వైఎస్ఆర్ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని, గ్రామాలలో ఎక్కడ ఒక రోడ్డు వేసిన పాపాన పోలేదని ప్రజలకు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత బండి ఆత్మకూరు నుండి ఎర్రగుంట్ల మీదుగా కొరట మద్ది వరకు మూడు కోట్ల 25 లక్షలతో తారు రోడ్డు నిర్మించడం జరిగిందని ఎమ్మెల్యే బుడ్డా ప్రజలకు వివరించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా కొంతమందికి తల్లికి వందనం పథకం కింద నిధులు మంజూరు కాలేదని మహిళలు మంత్రి ఫరూక్, ఎమ్మెల్యే బుడ్డా దృష్టికి తెచ్చారు. కొత్త పింఛన్లు కూడా మంజూరు కావడం లేదని విషయాన్ని కూడా పలువురు వారి దృష్టికి తెచ్చారు. కొత్త పింఛన్లు త్వరలోనే మంజూరు అవుతాయని ప్రజలకు నాయకులు వివరించారు. మంత్రి ఫరూక్, ఎమ్మెల్యే బుడ్డా, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి గ్రామానికి వచ్చిన సందర్భంగా నంద్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్ పోలీస్ సిబ్బందితో బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన శేగి రెడ్డి వెంకటరమణారెడ్డి, దేరెడ్డి రఘు స్వామి రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సిద్దయ్య, గోవింద్ రెడ్డి, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి, మండల కన్వీనర్ ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, శ్రీశైలం ట్రస్టీ బోర్డ్ మాజీ డైరెక్టర్ చిట్టి బోట్ల భరద్వాజ్ శర్మ, సుధాకర్ రెడ్డి, తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నంద్యాల పట్టణ కేంద్రంలోని రామలింగారెడ్డి మహిళా కళాశాల నందు సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహన కల్పించిన శక్తి టీం బృందాలు.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు శక్తి టీం మరియు ఉమెన్స్ సేఫ్టీ నోడల్ ఆఫీసర్ అడిషనల్ ఎస్పి అడ్మిన్ సూచనల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని రామలింగారెడ్డి మహిళా కళాశాల నందు సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శక్తి టీం బృందం మరియు ఎన్ సి సి విభాగానికి చెందిన మహిళలతో సెల్ఫ్ డిఫెన్స్ పై ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ జయరాములు మాట్లాడుతూ అమ్మాయిలు, మహిళలు తమ భద్రతకు సంబంధించిన విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే, మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి స్వీయ రక్షణ పద్ధతులను తెలుసుకోవడం చాలా ముఖ్యం అన్నారు. మనకు ఎలాంటి ఆపద జరగదనే సానుకూల ఆలోచన మంచిదే అన్నారు. ప్రతి ఒక్కరు ఆపత్కాలాన్ని ఎదుర్కుంటారని కాదు, కానీ అనుకోకుండా వచ్చిన ఆపదని ఎదుర్కోడానికి మాత్రం ప్రతి అమ్మాయి సిద్ధంగా ఉండాలని తెలిపారు. మీ మీద ఎలాంటి దాడి జరిగాన ఎదుర్కోగలగాలని అన్నారు. అలాంటి సమయంలో మిమ్మల్ని కాపాడే ఈ ఆత్మరక్షణ పద్ధతుల గురించి తెలుసుకొని సాధన చేయడం ద్వారా ఇవి మీ ప్రాణాలను కాపాడడంతో పాటే ఆపత్కాలం నుంచి రక్షిస్తాయని తెలియజేశారు.



## కామేశ్వరి అమ్మవారికి గాజులు విరాళం.



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన కామేశ్వరీ దేవి అమ్మవారికి రానున్న రెండవ శ్రావణ శుక్రవారం సందర్భంగా గాజులతో అలంకరించేందు కోసం మహిళా భక్తులు గాజులను విరాళంగా అందజేశారు. సోమవారం నంద్యాలకు చెందిన మహిళా భక్తులు వెంకటసుబ్బమ్మ , శ్రీలక్ష్మి, సూర్యకళ, రాజ్యలక్ష్మి తమ మిత్రబృందంతో కలిసి మహానంది క్షేత్రానికి వచ్చారు. దైవ దర్శనానంతరం ఆలయ ఏఈఓ మధుకు అందజేశారు.

## పెండింగ్ లో ఉన్న ఐదు నెలల జీతాలను వెంటనే ఇవ్వాలి



గూడూరు పల్లెవెలుగు జూలై మెప్మాలో పని చేస్తున్నటువంటి రిసోర్స్ పర్సన్స్ (ఆర్పి )ల పెండింగ్ లో ఉన్న ఐదు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని, అదనపు పనులు అప్ప చెప్పకూడదని గ్రేడింగ్ విధానం రద్దు చేయాలని, గూడూరులో సిఐటియు ఆధ్వర్యంలో మెప్మా ఆర్పీలు టీఎంసీ రాములు కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మెప్మా రిసోర్స్ పర్సన్స్, (ఆర్పి ) ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు ప్రభావతి, సిఐటియు డివిజన్ కార్యదర్శి జే, మోహన్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు యశోద,భారతి,లు మాట్లాడుతూ ఆర్పీ ల జీతాలు ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్నాయని, జీతాలు లేక ఆర్పిలు తమ కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని, వెంటనే పెండింగ్ జీతాలు విడుదల చేసి ఆర్పి లను ఆదుకోవాలని, ఆర్పీల వేతనాల కొరకు రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ కేటాయించి నెలనెల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, మెప్మా ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ఆర్పీలకు అదనపు పనుల భారం ఎక్కువైందని, అదన పని భారాన్ని వెంటనే తగ్గించాలని, ఆర్పీలకు టిఏలు ఇచ్చి, గ్రేడింగ్ విధానం రద్దు చేయాలని, అర్హత కలిగిన ఆర్పీలను సి ఓ, మరియు డీఈవోగా ప్రమోషన్ ఇవ్వాలని, ఆర్పీల వేతనం వారి వ్యక్తిగత అకౌంట్లో జమ చేయాలని, ఆర్పి లకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, ఆర్పీల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలుతీసుకోవాలనివారుకోరారు కార్యక్రమంలో గూడూరు మెప్మా ఆర్పీలు పార్వతి, రేష్మ,నాగలక్ష్మి, శిరీష, లింగేశ్వరి, ప్రభావతి, ఫరీదా, మల్లీశ్వరి, షమీం, కళావతి, పద్మావతి, రామాంజనమ్మ తదితర ఆర్పి లు పాల్గొన్నారు

## రుద్రవరం మండలంలో ఘనంగా నాగుల చవితి వేడుకలు.



రుద్రవరం. పల్లె వెలుగు : శ్రావణమాసం శుద్ధ చవితి, పంచమి తిథులను పురస్కరించుకొని మండలంలో నాగుల చవితి, గరుడ పంచమి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో కొలువై ఉన్న నాగేంద్రుని పుట్టలో పాలుపోసి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోయడం అనాదిగా వస్తున్న ఆచారం అని ఈ పూజల వల్ల సకల దోషాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయని పూజారి వారణాసి గోపి శర్మ తెలిపారు. ఈ పూజలు చేయడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని సంతానం లేని వారికి పుత్ర సంతానం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ పూజ కార్యక్రమంలో పూజారి వారణాసి గోపి శర్మ, శివ, భక్తులు పాల్గొన్నారు.



## నాగుల పూజల్లో మహిళలు



దొర్నిపాడు జూలై 28పల్లె వెలుగు న్యూస్ నాగల చవితి పండుగను పురస్కరించుకొని సోమవారం ఉదయం నుండి మహిళలు స్నానాలు ఆచరించి నాగులకు, పుట్టల వద్దకు వెళ్లి పుట్టలో పాలు పోసి భక్తిశ్రద్ధలతో నాగదేవతలకు ముక్కులు తీర్చుకున్నారు దొర్నిపాడు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న మహిళలు పెద్ద సంఖ్యలో నాగుల చవితి పండుగ వేడుకలను నాగులకు పాలు, పందేరం, నూగు పిండి ,చలిపిండిలను సమర్పించి భక్తిని చాటుకున్నారు నాగదేవతలకు పుట్టలో పాలు పోసి భక్తితో ముక్కుకుంటే సౌభాగ్యానికి సంతానానికి, సకల అష్టైశ్వర్యాలకు కొదవ ఉండదని నాగుల చవితి పండుగను భక్తి తో చేసుకుంటామని మహిళలు తెలిపారు ,ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ రెండు రోజులు ఈ పండుగను జరుపుకుంటామన్నారు, నాగదేవతల విగ్రహాలకు పాలతో అభిషేకం చేసి పుట్టలో పాలు పోసి కొలిచేవారికి కొంగుబంగారంగా నాగ దేవతలు మా కోరికలుమొక్కులు తీరుస్తారని నమ్మకంతో పూజలు చేస్తున్నామన్నారు





## బాబు షూరిటీ మోసం గ్యారెంటీ, కల్ల బొల్లి మాటలతో అధికారం లోకి వచ్చిన

# కూటమి ప్రభుత్వం ప్రజా విశ్వాసం కోల్పోయింది

### ఎస్ వి మోహన్ రెడ్డి వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఈరోజు మాజీ ఎమ్మెల్యే కర్నూలు జిల్లా వైఎస్ఆర్సీపి అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి మరియు ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మాజీ అధ్యక్షురాలు విజయ మనోజ్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి మీ భవిష్యత్తుకు నేను గ్యారెంటీ అని చెప్పి చిట్ట చివరకు వారికి మోసం మాత్రం తప్పక చేస్తానని మరొకసారి చంద్రబాబు నాయుడు నిరూపించుకున్నారని విమర్శించారు. ప్రజా క్షేత్రంలో ఎవరైనా సరే ప్రజలకు సేవ చేయాలని తపన పడతారని అయితే కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజల కు మోసం చేస్తుంది ఆయన విమర్శించారు ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజా సంక్షేమం కొరకు వైఎస్ఆర్సీపి పార్టీ ముందు ఉంటుందని ఆయన తెలిపారు ఎస్ వి విజయ మనోహరి మాట్లాడుతూ ఆడబిడ్డలకు ప్రతి ఒక్కరికి 1500 రూపాయలు చెల్లిస్తానని, ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తానని చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు వాగ్దానం చేసి ఇప్పుడు వాటిని పక్కన పెడుతున్నాడని ఇది చాలా దారుణమని విమర్శించారు కార్యక్రమంలో వైఎస్ఆర్సీపి కార్పొరేటర్లు మున్నియమ, రాజేశ్వర రెడ్డి,శకమద్, కృష్ణకాంత్ వాసు,సీనియర్ నాయకులు అనుబంధ విభాగం అధ్యక్షులు వార్డు ఇన్చార్జిలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## బాలలతో బాల అకాడమీ పాఠశాలలో నాగుల చవితి వేడుకలు.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని బాల అకాడమీ రవీంద్ర హై స్కూల్ నందు నాగల చవితి వేడుకలు విద్యార్థులు ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరెస్పాండెంట్ రవీంద్రనాథ్ సార్ , ప్రిన్సిపల్ మాధవీలత హాజరై శ్రావణ శుక్ల చవితి నాడు విద్యార్థులతో మరియు ఉపాధ్యాయులతో కలసి నాగులచవితి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ ప్రకృతికి జీవికి మధ్య మనకు ఎంతో అవినాభావ సంబంధం కనిపిస్తుందని మనం నిశితంగా పరిశీలించగలిగితే ప్రకృతి నుండి మానవుడు తనకు కావలసింది పొందుతూ తిరిగి ఆ ప్రకృతిని సంరక్షించుకునే బాధ్యతను కూడా నాటి ఆటవిక స్థాయి నుండి నేటి నాగరిక సమాజం వరకు ప్రకృతిని దైవ స్వరూపంగా మానవులు భావించి సంరక్షించుకుంటూ ఉన్నంతకాలం సమస్త మానవకోటికి మరియు జీవకోటి మనుగడకు ముప్పు మాత్రం వాటిల్లదు అన్నారు. ఆ ప్రకృతిని మానవుడు చేజేతులారా కనుక నాశనం చేసుకుంటే ఇటు మానవకోటికి అటు జీవకోటికి తప్పక వినాశనానికి దారి తీస్తుందను భావంతో నేడు ప్రకృతి పర్యావరణ రక్షణ అంటూ కార్యక్రమాలు చేపడుతోంది నేటి సమాజం అని తెలిపారు.

చెట్టును, పుట్టను, రాయిని, రప్పను, కొండను, కోనను, నదిని, పర్వతాన్ని ఇలా సమస్త ప్రాణకోటిని దైవ స్వరూపంగా చూసుకుంటూ పూజిస్తూ వస్తున్నారు. అదే మన భారతీయ సంస్కృతిలోని విశిష్టత. అందులో భాగంగానే పామును కూడా నాగరాజుగా నాగదేవతగా పూజిస్తూ వస్తున్నారు. ఈ పాములు భూమి అంతర్భాగంలో నివసిస్తూ భూసారాన్ని కాపాడే ప్రాణులుగా సమస్త జీవకోటికి నీటిని ప్రసాదించే దేవతలుగా తలిచేవారు ఇవి పంటలను నాశనం చేసే క్రిమి కీటకాదులను తింటూ పరోక్షంగా రైతుకు నష్టం కలగకుండా చేస్తాయంట ఆలా ప్రకృతి పరంగా అవి మనకు ఎంతో సహాయపడుతూ ఉంటాయని అన్నారు. మన కంటికి కనబడే విష నాగుపాము కంటే మానవ శరీరం అనే పుట్టలో నిద్రిస్తున్న నాగుపాము మరింత ప్రమాదకరమని ఈ మానవ శరీరమనే పుట్టకు తొమ్మిది రంధ్రాలు ఉంటాయిని అన్నారు. వాటిని నవరంధ్రాలు అంటూ అంటారు. అందు కుండలిని శక్తి మూలాధార చక్రంలో పాము ఆకారము వలనే ఉంటుందని యోగ శాస్త్రం చెబుతుంది. జ్యోతిష్య పరంగా చూస్తే కుజ రాహు దోషాలు



ఉన్నవారు ఈ పూజలు చేయించుకున్నట్లయితే దోషాలు తొలగిపోతాయని ప్రజల నమ్మకం. విద్యార్థులలో సంస్కృతి సాంప్రదాయాలను పండుగలను, భక్తి భావాలను పెంపొందింప చేస్తూ, విద్యార్థులకు ఇచ్చేటువంటి జ్ఞాన సంపద ఇదేనని పేర్కొనడం జరిగింది.

## బ్యాంకు లాకర్ లో ఉండవలసిన అభరణాలు ఈవో ఇంట్లో.




పోరుమామిళ్ల జులై 28 పల్లె వెలుగు పోరుమామిళ్ల: ఎండోమెంట్ దేవస్థానానికి భక్తుల నుండి వస్తున్న నగదు. బంగారు. వెండి తదితర ఆభరణాలు బ్యాంకు లాకర్ లో ఉండవలసింది. కానీ ఆ అభరణాలు ఈవో నరసయ్య ఇంట్లో ఉంటున్నాయి. కానీ గ్రామ పెద్దలు కానీ. సంబంధించిన అధికారులు గాని చూచి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళితే: పోరుమామిళ్ల మండలంలోని గుర్రప్పగారిపల్లె గ్రామ సమీపంలో శ్రీ మద్దిమాను గుర్రప్ప స్వామి దేవస్థానం ఉంది. ఈ దేవస్థానానికి ప్రతి ఆదివారం భక్తులు భారీగా వస్తుంటారు. స్వామివారికి భక్తులు పూజలు నిర్వహించి భక్తులు తమ అనుకున్న కోరికలు తీరాయని నమ్మకంతో బోనాలు. కోళ్లు. మేకపోతులను బలి ఇస్తారు. ఈ దేవస్థానానికి సంబంధించిన ఈవో నరసయ్య. ఆధ్వర్యంలో మద్దిమాను గురప్ప స్వామి దేవస్థానంలో ఈనెల 25.వ తేదీన హుండీ లోని బంగారము, వెండి, నగదును లెక్కించడం చేశారు. ఈ లెక్కింపులో గుర్రప్పగారిపల్లె గ్రామానికి వైఎస్ఆర్సీపి మాజీ సర్పంచ్ మాల కొండయ్య. టిడిపి నాయకులు మల్లికార్జున రెడ్డి. తదితరులు కలసి హుండీ లెక్కింపు చేశారు ఈ లెక్కింపులో దాదాపు18 తులాల బంగారము. 14 కేజీ ల వెండి. తో పాటు 6 లక్షల రూపాయలు నగదు ఉన్నట్లు అధికారులు ధ్రువీకరించారు. నగదును మాత్రం బ్యాంకు ఖాతాలో జమ చేశారు. బంగారు. వెండి. లాకర్ లేదని సాకుతో లాకర్ ఓపెన్ చేసే వరకు దేవస్థానంలో భద్రపరచకుండా వాటిని ఈవో నరసయ్య ఇంటికి తీసుకువెళ్లారు. కానీ లెక్కింపు లో ఉన్న ఇరు వర్గాల పార్టీలు ఆ అభరణాల విషయంలో నోరు మెదపలేదు. దీంతో కొంతమంది భక్తులు. స్థానికులు వాటిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే 2011 వ సంవత్సరంలో ఈ దేవస్థానానికి సంబంధించి బంగారు.వెండి. నగలు చోరీ జరిగింది. అప్పట్లో ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్ విచారణ చేపట్టి ఎట్టకేలకు నిగ్గు తేల్చి అప్పట్లో పని చేస్తున్న మేనేజర్ పై చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా గత ఐదు నెలల క్రితం ఈ దేవాలయానికి సంబంధించి హుండీని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పలపడ్డారు. ఇలా దేవస్థానంలో చోరీకి పాల్పడడం.ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న ఈవో నరసయ్య ఈనెల 30 న పదవి కాలం పూర్తి కావడం. అదేవిధంగా కర్నూలు జిల్లాలో ఈవో నరసయ్య పై పలు అవినీతి ఆరోపణలు ఉన్నట్టు సమాచారం. దీంతో లెక్కింపబడిన అభరణాలపై ప్రజల్లో. మరియు భక్తుల్లో పలు అనుమానాల వ్యక్తం చేయడమే కాక ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా కర్నూలు ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్ చొరవ తీసుకొని ఈవో ఇంట్లో ఉన్న బంగారు. వెండిని స్వాధీనం చేసుకొని బ్యాంకు లాకర్ లో పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు ప్రజలు కోరుతున్నారు.

**బ్యాంకులో లాకర్స్ ఖాళీ లేవు.. అందుకే ఇంటికి తీసుకువెళ్లాను...**

**మద్దిమాను గురప్ప స్వామి దేవస్థానం ఈవో నరసయ్య...**

పోరుమామిళ్ల మండలంలోని మద్దిమాను గురప్ప స్వామి దేవస్థానానికి సంబంధించిన హుండీ లోని ఈనెల 25 వ తేదీన లెక్కింపు చేశామని అందులో ఉన్న నగదు ను బ్యాంకు ఖాతాలో జమ చేశామని. బంగారు. వెండి ని ఇంటికి తీసుకెళ్లాలని ఈవో నరసయ్య తెలిపారు. అదేవిధంగా బ్యాంకులో లాకర్ ఖాళీ లేవని బ్యాంకు అధికారులు చెప్పారని. అందువల్ల వాటికి భద్రత లేదని తన ఇంటికి తీసుకెళ్లినట్లు ఆయన వెల్లడించారు.

## ఎంపీ బీద మస్తాన్ ను కలిసిన బడిగింజల చంద్రమౌళి

జమ్మలమడుగు జులై 28 పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ని న్యూఢిల్లీ లోని ఆయన అతిథి గృహం లో మర్యాదపూర్వకంగా కలిసి ఏపీ లో చేనేతలకు ఆగిపోయిన సిల్క్ రాయితీ పథకం పునరుద్ధరించే లాగా రాజ్యసభలో ప్రస్తావించాలని కోరిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లాకా వెంగలరావు యాదవ్,బడిగించల చంద్రమౌళి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి.సానుకూల%శీ% గా స్పందించిన రాజ్యసభ సభ్యులు ఈ అంశం మీద రాజ్యసభ లో ప్రస్తావిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏపీ రాష్ట్ర యువజన అధ్యక్షులు చల్లా అనుదీప్,బీసీ నాయకులు సాంబశివ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రభాత్ జూనియర్ కళాశాల మరియు లోటస్ డిఫెన్స్ అకాడమి నీ సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి.

## డి ఐ ఈ ఓ శంకర్ నాయక్ కి వినతి పత్రం అందజేసిన విద్యార్థి యువజన సంఘాలు.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణంలోని స్థానిక శివారులో బండి ఆత్మకూరు వెళ్ళు మార్గంలో ఉన్న ప్రభాత్ జూనియర్ కళాశాల ఎటువంటి అనుమతులు లేకుండా షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా మరియు ఫైర్ సేఫ్టీ పర్మిషన్ లేకుండా ఒకే క్యాంపస్ లో రెండు కళాశాలలు మరియు డిఫెన్స్ అకాడమీ మరియు హాస్టల్ కు పర్మిషన్ లేకున్నా యాజమాన్యం నిర్వహిస్తున్నారని విద్యార్థుల వద్ద నుంచి లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేస్తూ నాణ్యత లేని భోజనం పెడుతున్నారని విద్యార్థులు వాపోతున్నారని నంద్యాల జిల్లా డి ఐ ఈ ఓ శంకర్ నాయక్ కి వినతి పత్రం అందజేసిన రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు, రాష్ట్ర కార్యదర్శి పూల వెంకట్, టిఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల జయరాజు, ఎన్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగ సారి సుంకన్న అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రభాత్ జూనియర్ కళాశాలను సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## బాల్య వివాహాలు చెయ్యడం చట్టరీత్యా నేరం.. సిఐ దస్తగిరి బాబు.



రుద్రవరం. పల్లె వెలుగు : బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని సిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని అప్పనపల్లె, గోనంపల్లె గ్రామాలలో తల్లిదండ్రులతో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఆయన తెలిపారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలకు కనీస వయస్సు స్త్రీలకు 18 సంవత్సరములు, పురుషులకు 21 సంవత్సరములు పూర్తి అయ్యేవరకు వివాహాలు చేయవద్దన్నారు. అలా చేస్తే చట్టరీత్యా నేరస్తులు అవుతారని ఆయన తెలిపారు. పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు బాలన్న, రాంభూపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ జయమ్మ తదితరులు ఉన్నారు.

## నంద్యాల వరదరాజుల రెడ్డి ఆరోగ్యం పరిస్థితులను తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి



ప్రొద్దుటూరు జూలై 28 పల్లె వెలుగు ఇటీవల హార్ట్ ఆపరేషన్ చేయించుకుని వచ్చిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి రాధా నగర్ లోని ఆయన నివాసంలో జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ కలిసి ఆరోగ్య స్థితిగతులను తెలుసు కున్నారు. అనంతరం అయనమాట్లాడుతూ %మీూా% వరదరాజుల రెడ్డి విలువలతో కూడిన రాజకీయం చేసే గొప్ప వ్యక్తి అని, పేదల పక్షాపతి అయినా వరద రాజురెడ్డి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యవంతముగా ఉండాలని నియోజకవర్గంలోని ప్రజలకు అయన మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు జనసైనికులు హరీష్, కేశవ్, నాగరాజు తదితరులు కలిసినారు

## కాంట్రాక్ట్ మనోధైర్యమా... అధికారుల నిర్లక్ష్యమా?

పోరుమామిళ్ల, జూలై 28 పల్లె వెలుగు రంపాడు రోడ్డులో గాండ్ల వీధి వద్ద మెయిన్ రోడ్డులో జరుగుతున్న డ్రైనేజీ పైపులైన్ల నిర్మాణం నాణ్యతా లోపాలతో జరగుతోందని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సంస్థ ఆగ్రహం వ్యక్తం చేసింది. సంస్థ చీఫ్ గంగన్న ఆదేశాల మేరకు సెక్రటరీ ఫణిరావు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్శనలో ఆయన మాట్లాడుతూ, “నిర్మాణ లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పైపు ఇరుపక్కల గోడలేవీ లేకుండా, కంక్రీట్ కడ్డీలు లేకుండానే తక్కువ నాణ్యత గల కాంక్రీట్ నింపి పైపును మూసివేశారు. రోజూ వందలాది హెవీ వాహనాలు ఈ రహదారిపై పోవడం వల్ల డ్రైనేజీ కుంగిపోయే ప్రమాదం అధికంగా ఉంది,” అని తెలిపారు. కాంట్రాక్టర్ తన పని తాను చేసుకుంటూ, అధికారులు కనీస పరిశీలన చేయకపోవడమే దీనికి కారణమని మండిపడ్డారు. వాటర్ క్యూరింగ్ సరిగ్గా చేయకపోవడంతో రోడ్డు పునాది బలహీనంగా మారిందన్నారు. “ఇలా కొనసాగితే ఈ రోడ్డు నెలల వ్యవధిలోనే ధ్వంసమవుతుంది. వచ్చే తరం దీనిని చూడలేరు. ప్రజల ఖజానాను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలి,” అంటూ ఆలిండియా హ్యూమన్ రైట్స్ తీవ్ర డిమాండ్ చేసింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిని సరైన ప్రమాణాలతో నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.



# వైకాపా, టీడీపీ నాయకులు విమర్శలు ప్రతి విమర్శలు మానండి

### పులివెందుల అభివృద్ధికి తోడ్పడండి
### పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీఇంచార్జ్, పట్టణ అధ్యక్షుడు

**పులివెందుల జులై 28 పల్లె వెలుగు** వైకాపా నాయకులు, టిడిపి నాయకులు, విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవడం మానుకొని పులివెందుల అభివృద్ధికి తోడ్పడాలని పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి , పులివెందుల పట్టణ అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి లుఅన్నారు. ఈ సందర్భంగా వారుసోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైకాపా టీడీపీ నాయకులు ప్రజలను భయభ్రాంతులను చేసే విధంగా విమర్శలు ప్రతి విమర్శలు చేసుకుంటున్నారని, పులివెందుల ప్రాంత ప్రజలు ఫ్యాక్షనిజాన్ని మానేసి ఆనందంగా ఉన్నారన్నారు. అలాంటి పులివెందుల ప్రాంతంలో మళ్ళీ ఫ్యాక్షను మొదలుపెట్టే విధంగా విమర్శలు ప్రతి విమర్శలు చేయడం చాలా బాధాకరమన్నారు. పులివెందుల ప్రాంతంలో ఫ్యాక్షనిజం రాజారెడ్డి తోనే అంతమైందన్నారు. కన్న తండ్రిని చంపినా కూడా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పులివెందుల ప్రాంత ప్రజలు ఫ్యాక్షన్ ను వీడి సంతోషంగా ఉండాలని ఆయన సిద్ధాంతం అన్నారు. పులివెందుల అభివృద్ధి పైన ఇరు పార్టీ నాయకులు మొగ్గు చూపాలన్నారు. పులివెందుల ప్రాంతంలో మెడికల్ కాలేజీ, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్య, జగనన్న కాలనీలోని ఇండ్ల సమస్య అలానే ఉందన్నారు. అలాంటి వాటిపై దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఓ పక్క వేంపల్లిలో మెయిన్ బజార్లో రోడ్డు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు, అలాగే గండిక్షేత్రం సమీపంలో బ్రాందీ షాపు పెట్టడం ఏమిటన్నారు. ఈ బ్రాందీ షాప్ వలన భక్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. శ్రావణమాసం వస్తే దాదాపు 5 కిలోమీటర్ల దూరం వరకు జనాలు ఉండేవారు ఇప్పుడు ఈ బ్రాందీ షాపు ఉండడం వలన మందుబాబులు ఎక్కడ ఉంటారో అని భయాందోళనకు గురి చెందుతున్నారన్నారు. ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతుంది అన్నారు. తెల్లవారకముందే బ్రాందీ షాపులు తెరుచుకుంటున్నాయన్నారు. ఇలాంటి సమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టి ప్రజలకు మేలు జరిగే విధంగా చూడాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ పులివెందుల మండల ఉపాధ్యక్షులు ఖాదర్,బిసి సెల్ పులివెందుల నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు,సాయి,వినయ్,అక్షిత్,వినోద్ త ధతరులు నాయకులు పాల్గొన్నారు



# టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందించాలి ..
### - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి



**జమ్మలమడుగు జూలై 28 పల్లె వెలుగు** జమ్మలమడుగు మండలపరిధిలోని గూడెం చెరువు పంచాయతీలో ఉన్న టిడ్కో గృహాలు వీలైనంత తొందరగా సిద్ధం చేసి లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాష్ట్ర విప్, జమ్మల మడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు గూడెం చెరువు పంచాయతీలో ఉన్న టీడ్కో గృహాలను ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి, ఆర్డీవో ఆదిమూలం సాయి శ్రీ, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే టిడ్కో గృహాలు నిర్మించి ఏళ్ళు అవుతున్నాయని వీలైనంత తొందరగా లబ్ధిదారులకు అందించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర రావు, అర్బన్ సీఐ లింగప్ప, రెవెన్యూ సిబ్బంది ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక




**జమ్మలమడుగు జులై 28 పల్లె వెలుగు** జమ్మలమడుగు పట్టణంలోని ఎస్ఎఫ్ఐ నూతన పట్టణ కన్వీనింగ్ కమిటీని జిల్లా అధ్యక్షుడు ఎద్దు రాహుల్ ,మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు దాసు, ఏ. వినయ్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీని 15 మంది సభ్యులతో ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. నూతన అధ్యక్షుడిగా హరిబాబు ,కార్యదర్శిగా జెర్మియా ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ అధ్యయనం పోరాటం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే వినాదాలతో ముందుకెళుతూ జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని వాళ్లు నూతన కమిటీకి తెలియజేశారు. సభ అనంతరం బద్వేల్ పట్టణంలో ఈనెల 30 31న తేదీలలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా వద్ద కరపత్రాలను విడుదల చేశారు.

# ఎల్లో బుక్కులోని హామీలు గాలికి వదిలేసి...రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం పై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి...





**నంద్యాల ప్రతినిధి:: జులై 28 (పల్లె వెలుగు)** నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 39, 40,41, 42 వార్డులకు సంబంధించి బాబు సూరిటి - మోసం గ్యారంటీ కార్యక్రమం రోజాకుంట శాదిఖాననందు నిర్వహించడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం 2024 ఎన్నికలలో అమలు చేయలేని హామీలను గుప్పించి ప్రజలను మోసం చేశారని సంక్షేమ పథకాలు అందించాలంటే ఆంధ్రప్రదేశ్ను అమ్మాలంటూ రాష్ట్ర మంత్రి మాట్లాడుతున్నారు కూటమి ప్రభుత్వం ఎల్లో బుక్కులో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి రెడ్డి బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో మహిళలకు ఆడబిడ్డ నిధి అమలు చేస్తామని చెప్పి మోసం చేసి అధికారంలోకి వచ్చారని ఆడబిడ్డ నిధి ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్మాలని కూటమి ప్రభుత్వంలో ఉన్న ముఖ్య నేత మంత్రి ఆచ్చెనాయుడు వ్యాక్యలు ఎంతో హాస్యాస్పందంగా ఉందని, మహిళలను కించపరిచే వ్యాక్యలను చేయడం కూటమి నేతలకు తగదని మండిపడ్డారు. తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని చెబుతూ కేవలం కొంత మందికి మాత్రమే అరకొరగా ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తామని ఎన్నికల నాడు చెప్పిన కూటమి ప్రభుత్వ నేతలు నేడు కేవలం ఆయా జిల్లాలకు పరిమితం చేయడం మహిళలను మోసం చేయడం అని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానని మోసం చేసి అధికారం చేపట్టిన కూటమి నేతలను సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని కోరితే అడిగిన వారి నాలుక మందం అని అవమానకరంగా మాట్లాడటం సరికాదన్నారు. సాధ్యంకాదని తెలిసికూడా సూపర్ సిక్స్ పథకాలను ఎరగా చూసి అధికారంలోకి వచ్చి ప్రజలను నేట్టేట ముంచారని ఆరోపించారు. సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతున్నారని, సంపద సృష్టిస్తానన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు నేడు ఎక్కడికి పోయాయని విమర్శించారు. సాధ్యం కాని పథకాలను ప్రజల ముందుకు తీసుకువచ్చి మోసం చేశారని, రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ కక్షపూరితంగా వైఎస్సార్సీపీ నేతలను, ప్రభుత్వ ఉన్నత అధికారులను, సోషల్ మీడియా ప్రతినిధులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న ఆరాచకాలను, మోసాలను, దుర్మార్గులను, అవినీతిని, అమలుకు నోచోని సూపర్ సిక్స్ పథకాల గురించి, రాష్ట్రంలో నడుస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ప్రజలకు తెలియజేయాలని ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్తలను, నాయకులను కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగి శెట్టి శ్రీధర్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర జనరల్ సెక్రటరీ డా. శశికలారెడ్డి, కౌన్సిలర్స్ గొల్ల లక్ష్మీదేవి,పున్న రాజేశ్వరి, ఎస్ పి శిరీష, మాజీ కౌన్సిలర్స్ లక్ష్మి నారాయణ,పున్న శేషయ్య, కిరణ్ కుమార్, మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అన్నప్రసాద వితరణ






**నంద్యాల . జూలై 28 . (పల్లె వెలుగు ):** నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ చందా చంద్రమోహన్ తండ్రి కీర్తిశేషులు చందా రామయ్య జ్ఞాపకార్థం నంద్యాల జిల్లా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ సోమేసుల నాగరాజు, కార్యదర్శి లయన్ తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి లయన్ ఎ.జనార్ధన్, ఉపాధ్యక్షుడు లయన్ కూర ప్రసాద్, సహాకార్యదర్శి లయన్ ఇమ్మడి వెంకటరామకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.




# పెను ప్రమాదం - ప్రాణాపాయం.

### కూలేందుకు సిద్ధంగా.ఉన్న మొండి గోడల పట్ల గ్రామ పంచాయతీ స్పందించాలి.



**శిరివెళ్ళ : పల్లె వెలుగు -** నిత్యం రాకపోకలతో అధిక జన సంచారంతో రద్దీగా ఉండే ప్రాంతంలో పాత ఇంటి గోడలు పెను ప్రమాదంగా దర్శనం ఇస్తున్నాయి. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్తితి నెలకొన్నది. జనాల మిద కూలితే ప్రాణాలు పోవడం ఖాయం అని భయాందోళన చెందుతున్నారు. శిరివెళ్ళ మేజర్ గ్రామ పంచాయతీ అధికారులు ప్రమాదం సంభవించి ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడకముందే తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పేర్కొన్నారు.. శిరివెళ్ళ మేజర్ గ్రామ పంచాయతీ లోని రుద్రవరం వెళ్లే టర్నింగ్ పాయింట్ వద్ద పురాతన మొండి గోడలు మృత్యు దేవతలా దర్శనం ఇస్తున్నాయని జనలా మీద మొండి గోడలు పడకముందే గ్రామ పంచాయతీ అధికారులు కూల్చాలని గ్రామస్తులు పేర్కొన్నారు.. నిర్మాణ కాలపరిమితి మించిపోయి కాలం చెల్లిన అనేఖ కట్టడాలను ప్రభుత్వం కూల్చి వేసి ప్రత్యాన్యాయంగా నూతన నిర్మాణాలు చేపడుతుంటే శిరివెళ్ళ మేజర్ పంచాయతీ గ్రామంలో మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు.

# కోటగుళ్లలో ఘనంగా శ్రావణ తొలి సోమవారం పూజలు

### భక్తులతో కిక్కిరిసిన ఆలయం
### స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ
### భవాని అమ్మవారికి తాంబూలాలు సమర్పించిన మహిళలు



**భూపాలపల్లి జూలై 28 పల్లె వెలుగు ప్రతినిధి:** శ్రావణ మాస మొదటి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు భవానీ మాతకు తాంబూలాలు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం తొలి సోమవారం కావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.



# ఆత్మీయ బంధువులందరికీ నాగుల చవితి శుభాకాంక్షలు:

### గ్రామ సర్పంచ్ - మెర్వ చిన్న నరసింహారెడ్డి:

**శిరివెళ్ళ: పల్లె వెలుగు-** కామినేని పల్లె స్థానిక- మండలంలోని గ్రామాలలో - సోమవారం నాడు-నాగుల చవితి పండుగ జరుపుకుంటున్నా ఆత్మీయ హిందూ బంధువులందరికీ నాగుల చవితి శుభాకాంక్షలు కామినేని పల్లె గ్రామ సర్పంచ్ మేరువు చిన్న నరసింహారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నాగుల చవితి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరికి పాడిపంటలతో తులతూగూతూ ఉండాలని దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరారు.



# మోడల్ పాఠశాలను బెస్ట పాఠశాలగా గుర్తింపు:

### 29 న పాఠశాలలో సమావేశం: మీడియా మిత్రులకు ఆహ్వానం:
### డాక్టర్ ప్రిన్సిపాల్ ఇస్రాత్ బేగం:

**శిరివెళ్ళ :- పల్లె వెలుగు** మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాల పీ ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ బెస్ట్ స్కూల్ గా ఎంపిక కావడం జరిగింది అని కావున లాంచింగ్ ప్రోగ్రామ్ కలదు. ఈ ప్రోగ్రామ్ ను వెంటనే చేయవలసినదిగా డిఇఓ నుండి 28 వ తేదీన ఆదేశాలు రావడం జరిగింది అని వెంటనే స్పందించి 29 వ తేదీన బుధవారం ఉదయం 9.30 గంటలకు కార్యక్రమాలు నిర్వ ఇస్తామని ఏపీ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఇశ్రత్ బేగం అన్నారు. ఈ కార్యక్రమాలకు. జిల్లా అధికారులు డి ఈ ఓ ఇతర అధికారులు రావడం జరుగుతుందని అన్నారు. కనుక . మీడియా మిత్రులు అందరు విచ్చేసి కార్యక్రమా లను జయప్రదం చేయవలసినదిగా-ఇశ్రత్ బేగం తెలిపారు.



# కేటీఆర్ నువ్వో బచ్చా గానివి.. నీ పద్ధతి మార్చుకో..

- రాజకీయ అవగాహన లేని వ్యక్తివి మా ప్రభుత్వాన్ని దున్నపోతు ప్రభుత్వమంటావా..
- పదేళ్లు అధికారంలో ఉండి వందలాది మంది ఆత్మహత్యలకు కారణమైంది మీరు కదా..
- పదేళ్ల మీ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మీరు కాదా..
- మీ ప్రభుత్వ హయాంలో వేలాది ఎకరాల భూములు కొల్లగొట్టి లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారు..
- దళిత ముఖ్యమంత్రి, మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం లాంటి ఎన్నో అబద్ధపు హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం మీది..
- భారతదేశంలో అబద్ధాలు పుట్టిందే కేసీఆర్, కేటీఆర్ ఇంట్లో..
- వ్యాపారాలే లేవన్న మాజీ ఎమ్మెల్యే మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయి..
- విదేశాల్లో ఉన్న నీ వ్యాపారాల చిట్టా మొత్తం తీస్తా..
- త్వరలోనే పూర్తి వివరాలతో మీడియా ముందుకు వస్తా..
- మీ పార్టీ నేతలను మేము వేధిస్తున్నామని అంటున్నారు..
- మీ ప్రభుత్వ పాలనలో మా నాయకులు కోటగిరి సతీష్ గౌడ్, బండ శ్రీకాంత్, కురిమిళ్ల శ్రీనివాస్, జోడు ప్రదీప్ ముదిరాజ్ లపై అక్రమ కేసులు పెట్టించింది మీరు కాదా..

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

భూపాలపల్లి జూలై 28 పల్లె వెలుగు ప్రతినిధి: కేటీఆర్ నువ్వో బచ్చా గానివి.. నీ పద్ధతి మార్చుకో.., కనీస రాజకీయ అవగాహన లేని వ్యక్తివి నువ్వు మా(సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం)ప్రభుత్వాన్ని దున్నపోతు ప్రభుత్వమంటావా అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర స్థాయిలో ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఈరోజు సోమవారం సాయంత్రం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పదేళ్లు అధికారంలో ఉండి వందలాది మంది ఆత్మహత్యలకు కారణమైంది మీ బీఆర్ఎస్ హయంలో కాదా అని ప్రశ్నించారు. పదేళ్ల మీ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మీరు కాదా అని అన్నారు. మీ ప్రభుత్వ హయాంలో వేలాది ఎకరాల భూములను అప్పనంగా కొల్లగొట్టి లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని అన్నారు. రాష్ట్రానికి దళిత ముఖ్యమంత్రి చేస్తానని మాటిచ్చి చేయలేదన్నారు. అదేవిధంగా, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం లాంటి ఎన్నో అబద్ధపు హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం మీదన్నారు. భారతదేశంలో అబద్ధాలు పుట్టిందే కేసీఆర్, కేటీఆర్ ఇంట్లోనని అన్నారు. తనకు వ్యాపారాలే లేవని మాజీ ఎమ్మెల్యే మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాల్లో ఉన్న నీ వ్యాపారాల చిట్టా మొత్తం తీసి, పూర్తి వివరాలతో మీడియా ముందుకు త్వరలోనే వస్తానని ఎమ్మెల్యే అన్నారు. మీ పార్టీ(బీఆర్ఎస్) నేతలను, కార్యకర్తలను మేము(కాంగ్రెస్) వేధిస్తున్నామని అంటున్నారు. మీ ప్రభుత్వ పాలనలో మా నాయకులు కోటగిరి సతీష్ గౌడ్, బండ శ్రీకాంత్, కురిమిళ్ల శ్రీనివాస్ లపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించింది మీరు కాదా అని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ వాళ్లవి ఇసుక ర్యాలీలు జరుగుతున్నాయని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మీ ప్రభుత్వ హయాంలో వడ్డేపల్లి(హన్మకొండ) జీఎంఆర్ కట్టడాలకు ఇసుకను



అక్రమంగా మోరంచపల్లి బ్రిడ్జి వద్ద డంప్ చేసి హన్మకొండ, హైదరాబాద్, భూపాలపల్లి కి లారీలల్లో తరలించింది మీరు కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. భూపాలపల్లి నియోజకవర్గానికి పదేళ్లు మీరు ఎమ్మెల్యేగా ఉండి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, నేను(జీఎస్సార్)ఎమ్మెల్యే గా ఉన్న 18 నెలల్లోనే ఎంతో అభివృద్ధి చేసి చూపిస్తున్నందుకు అసూయ, ఈర్ష్య, కండ్లమంటతో తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన శిలాఫలకాల పైన నా ఫోటోలు పెడితే, స్మశానవాటికల్లో సమాధుల పైన ఫోటోలు పెట్టుకున్నట్లు.. అని మాజీ ఎమ్మెల్యే మాట్లాడిన తీరు సరైనది కాదన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు నాలుగైదు వందల కోట్ల అభివృద్ధి పనులు చేశానని, అవన్నీ పనులు త్వరలోనే పూర్తవుతాయని, ఆ పనులు పూర్తి కాకపోతే వచ్చే ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా పోటీ చేయనని ఎమ్మెల్యే అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు తప్పుడు మాటలు మానుకుంటే బాగుంటుంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పి, గుండు సున్నా వేసి విశ్రాంతినిచ్చారు. ఇప్పుడు త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని, ఆ ఎన్నికల్లో కూడా ప్రజలు మీకు పెద్ద గుండు సున్నా వేస్తారని ఎమ్మెల్యే అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి :జిల్లా అదనపు కలెక్టర్



భూపాలపల్లి జూలై 28 పల్లె వెలుగు ప్రతినిధి: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజావాణిలో ప్రజలు 59 దరఖాస్తులను అందచేశారని తెలిపారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి



జూలై 28. పల్లె వెలుగు దినపత్రిక .దమ్మాయిగూడ : మున్సిపాలిటీలోని పలు చోట్ల నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి కి దమ్మాయిగూడ మాజీ వార్డు సభ్యుడు దుర్గం సాయినాథ్ గౌడ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయినాథ్ గౌడ్ వీధి కుక్కలు, వీధి లైట్లు గత కొంత కాలంగా వెలగడం లేదని, మెయిన్ రోడ్డులో దమ్మాయిగూడ నుండి నాగారం మధ్య ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గుంతలు పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పలు కాలనీల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి సమయంలో వీధి కుక్కల బెడదా ఎక్కువగా ఉండటంతో ప్రజలు బయటకు వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. వీధి దీపాలు వెలగడం లేదని మున్సిపల్ సిబ్బందికి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమస్యలు పట్టించుకొని సమస్యలకు పరిష్కారం చూపాలని విన్నవించారు.

## శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు

### రామాలయ అభివృద్ధికి నగదు అందజేత



భూపాలపల్లి జూలై 28 పల్లె వెలుగు ప్రతినిధి: గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి వారికి శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు అదేవిధంగా గణపురం మండల కేంద్రానికి చెందిన కట్టుకూరి రాధిక శ్రీనివాస్ దంపతుల. కుమార్తె అయినా కటకూరి అశ్విని జ్ఞాపకార్థంగా ఆలయ అభివృద్ధి కొరకు 10.116 రూ లను ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ గారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్,మూల శ్రీనివాస్,బటిక స్వామి,దైవాల భద్రయ్య,పాండవుల భద్రయ్య,మాదాసు అర్జున్,బూర రాజగోపాల్,మాదాసు మొగిలి,ఉయ్యాల బిక్షపతి,గోరంట్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ప్రాణాలు కాపాడిన హైడ్రా హీరోలకు కమిషనర్ సన్మానం



28 పల్లె వెలుగు దినపత్రిక. దుర్గం చెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని చాకచక్యంగా కాపాడిన హైడ్రా డీఆర్ ఎఫ్ సిబ్బంది తిరుపతి యాదవ్, సంతోష్ చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు అభినందించారు. ఈ నెల 25న రామిరెడ్డి అనే యువకుడు తీగల వంతెన అంచున నిలబడి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా.. అక్కడ విధుల్లో ఉన్న డీఆర్ ఎఫ్ సిబ్బంది కాపాడిన విషయం అందరికీ విధితమే. రామిరెడ్డిని మాటల్లో పెట్టి.., దృష్టి మరల్చి.. క్షణాల్లో కాపాడిన తిరుపతి యాదవ్‌ను కమిషనర్ అభినందించారు. అలాగే అక్కడ విధుల్లో ఉండి.. యువకుడిని కాపాడేందుకు సహకరించిన సంతోష్ చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను కూడా శాలువ కప్పి సన్మానించారు. దుర్గం చెరువు వంతెనపై నీరు నిలబడకుండా.. రంధ్రాలను శుభ్రం చేస్తున్నప్పుడు ఓ యువకుడు దూకేందుకు యత్నిస్తున్న దృశ్యాలను చూశామని.. ఒకవైపు అతడిని దూకవద్దు అని మాటల్లో పెట్టి... మరో వైపునుంచి వచ్చి కాపాడినట్టు ఆ ముగ్గురు డీఆర్ ఎఫ్ ఉద్యోగులు కమిషనర్‌కు వివరించారు.

## వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాల అడ్మిషన్లు గోడ పత్రికలు, కరపత్రాల ఆవిష్కరణ :జిల్లా అదనపు కలెక్టర్



నైపుణ్యానికి నాణ్యతను అందించే కేంద్రాలు వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాల అడ్మిషన్లు గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలు యువత నైపుణ్యానికి నాణ్యతను అందిస్తూ, స్వయం ఉపాధి మరియు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన కేంద్రాలని తెలిపారు. ఈ కేంద్రాలు యువతకు ఉపాధికి అనుగుణంగా అత్యాధునిక శిక్షణను అందిస్తాయని, నైపుణ్యం వల్లే భవిష్యత్ లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. యువత జిల్లాలోని ప్రభుత్వ ఐటిఐ మరియు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఆధ్వర్యంలో 2025-26/27 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ నూతన కోర్సులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఏటిసి, ఐటీఐలో ప్రవేశాలకు 10 వతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులు ఈ నెల 31వ తేదీలోగా %ష్ట్రజూం://ఱ్‌. వశ్రీఖఅస్త్రుఖ. స్త్రశీఙ. ఱఅ% వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేయాలని, దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్లైన్ పద్ధతిలో ఉంటుందని తెలిపారు. ఈ కోర్సుల కాలవ్యవధి కోర్సులను బట్టి ఒకటి, రెండు సంవత్సరాలు ఉంటుందని అభ్యర్థులు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసేటప్పుడు 10వ తరగతి మార్కులు షీట్, ఆధార్ కార్డు మరియు పాస్‌పోర్ట్ సైజు ఫోటోను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు ప్రభుత్వ ఏటిసి భూపాలపల్లి కార్యాలయాన్ని కానీ 8985100563 నంబర్ కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవాలని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జాయింట్ కమిషనర్ ఆఫ్ లెబర్ రాజేంద్రప్రసాద్, సహాయ కార్మిక అధికారి నారాయణ స్వామిలతో పాటు ఆర్డిఓ రవి, భూపాలపల్లి ఏటిసి ప్రిన్సిపాల్ జుమ్లా నాయిక్, భూపాలపల్లి, కాటారం, ఏటూరు నాగారం ప్రిన్సిపాళ్లు శేఖర్, జగన్ మోహన్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్



భూపాలపల్లి జూలై 28 పల్లె వెలుగు ప్రతినిధి: జిల్లాలో అంటువ్యాధుల నియంత్రణ, వ్యవసాయానికి అవసరమైన ఎరువుల అందుబాటుపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజారోగ్య పరిరక్షణ లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అలాగే రైతుల అవసరాలకు ఎరువుల అందుబాటు దృష్ట్యా జిల్లా కలెక్టర్ సూచనలతో సోమవారం అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,వ్యవసాయ అధికారి బాబూరావు,సహకార అధికారి వాల్యా నాయక్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.గోదాముల్లో ఉన్న ఎరువులు, విత్తన నిల్వలు, స్టాక్ బోర్డుల ఏర్పాటు, ధరల పట్టికలను పరిశీలించారు.జిల్లాలో ఎరువుల కొరత లేదని, అన్ని రకాల ఎరువులు అవసరమైన స్థాయిలో రైతులకు అందుబాటులో ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన అవసరం లేకుండా నేరుగా ఎరువులు పొందేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ గణపురం సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేయగా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి రేగొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక సహకార సంఘం ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ఎరువులు సమస్య వస్తే రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ నంబర్ 8977741771 కు కానీ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 7893098307 కంట్రోల్ నంబర్ కు కాల్ చేయాలని రైతులకు సూచించారు.ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన సూచనలు చేశారు. ప్రజారోగ్యం మరియు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు సరఫరాకు ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా వ్యవహరిస్తోందని ఏదేని అక్రమాలకు పాల్పడినా, ఎరువుల కొరత సృష్టించినా, నకిలీ విత్తనాలు విక్రయాలు జరిగినా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆధార్ నమోదు చేయాలని, రద్దీ ఉంటే స్లిప్పులు జారీ చేయాలని రైతులు ఎక్కువ సమయం వేచియుండకుండా రద్దీ నియంత్రణ చర్యలు పాటించాలని తెలిపారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

### బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి.




వెల్దండ జూలై28 పల్లె వెలుగు న్యూస్. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి .అన్నారు సోమవారం మండల కేంద్రంలోనీ ఆకృతి గార్డెన్లో ఏర్పాటుచేసిన మండల బిజెపి కార్యకర్తల సమావేశం. మండల అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తల్లోజు ఆచారి. హాజరై మాట్లాడుతూ. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రచించేందుకు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను దేశ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో. బిజెపి తాలూకా ఇన్చార్జ్ శేఖర్ రెడ్డి. సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి. జిల్లా నాయకులు. దుర్గాప్రసాద్. నరసింహ. అందోజు శ్రీనివాస్ చారి జంగయ్య యాదవ్. కృష్ణారెడ్డి. బాలస్వామి. చక్రవర్తి గౌడ్. మోహన్ రెడ్డి. దేవేందర్. రామస్వామి. శ్రీశైలం. విష్ణు గౌడ్. సత్యనారాయణ. రాములు. రవికుమార్. వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన : జిల్లా అదనపు కలెక్టర్



భూపాలపల్లి జూలై 28 పల్లె వెలుగు ప్రతినిధి: భూపాలపల్లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్, మందుల నిల్వ రిజిస్టర్‌ను ఆయన పరిశీలించారు.అవసరమైన మందుల నిల్వలు పూర్తిగా అందుబాటులో ఉండాలని, ఏ విధంగా లోపాలు తలెత్తకుండా చూడాలని సూచించారు.ఆరోగ్య కేంద్ర పరిసరాలను కూడా ఆయన పరిశీలించి శుభ్రత పరంగా మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రజలకు సమయానికి నాణ్యమైన వైద్యం అందేలా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, సమయ పాలన పాటించాలని వైద్యాధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి డా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి గారి వర్ధంతి



**కల్వకుర్తి జులై 28 పల్లె వెలుగు దినపత్రిక** రాజకీయాల్లో విలువలకు నిలువెత్తు శిఖరం, ఉత్తమ పార్లమెంటేరియన్, తెలంగాణ రాజనీతిజ్ఞుడు స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి గారి 6వ వర్ధంతి సందర్భంగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు ఆ మహనీయునికి ఘనంగా నివాళు లర్పించారు. మన కల్వకుర్తి నియోజకవర్గం ముద్దు బిడ్డ స్వర్గీయ శ్రీ సూదిని జైపాల్ రెడ్డి గారు. కల్వకుర్తి శాసనసభ నియోజకవర్గం నుండి 1969, 1984 మధ్య నాలుగు సార్లు ఆంధ్ర ప్రదేశ్ శాసన సభకు ఎన్నికయ్యాడు. ముందుగా కాంగ్రెసు పార్టీ సభ్యునిగా ఉన్నా, అత్యవసర పరిస్థితి నివ్యతిరేకిస్తూ 1977లో జనతా పార్టీలో చేరాడు, ఆ పార్టీలో 1985 నుండి 1988 వరకు జనరల్ సెక్రటరీగా వ్యవహరించాడు. ఆయన భారత పార్లమెంటుకు మొదటిసారిగా 1984లో మహబూబ్‌నగర్ లోకసభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యాడు. తరువాత భారత పార్లమెంటుకు మిర్యాలగూడ లోకసభ నియోజకవర్గం నుండి భారత జాతీయ కాంగ్రెసు అభ్యర్థిగా 1999, 2004లలో రెండు సార్లు ఎన్నికయ్యాడు. రాజ్యసభ సభ్యునిగా 1990, 1996 లలో రెండు సార్లు ఎన్నుకోబడ్డాడు. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా 1991, 1992 లో ఉన్నాడు. రెండు సార్లు సమాచార, ప్రసార శాఖా మంత్రిగా పనిచేశాడు. జైపాల్ రెడ్డి చట్ట సభలలో చేసిన డిబేట్లు అత్యంత కీలకమైనవిగా ఉంటాయి. ఇతను అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా 1998లో ఎన్నుకోబడ్డాడు. స్వర్గీయ శ్రీ సూదిని జైపాల్ రెడ్డి గారి 6వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

## అర్హత కలిగిన బధిర విభిన్న ప్రతిభావంతులకు ఉచితంగా టచ్ ఫోన్లు పంపిణీ..

### రూ.1.52 లక్షలు విలువైన 8 టచ్ ఫోన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్..



**ఏలూరు,చీఫ్ బ్యూరో జూలై, 28:పల్లె వెలుగు** ఇంటర్ మీడియట్ ఉత్తీర్ణులైన ఉండి సౌజ్ఞ భాష యందు ప్రావీణ్యత కలిగియుండి నిబంధనలమేరకు అర్హత కలిగిన 8 మంది బధిర విభిన్న ప్రతిభావంతులకు రూ. 1.52 లక్షలు విలువైన టచ్ ఫోన్లను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అందజేశారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఒక్కొక్కటి రూ. 19 వేలు విలువ చేసే వెరశి రూ. 1.52 లక్షల విలువైన టచ్ ఫోన్లను 8 మంది బధిరి లకు ఉచితంగా కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, విభిన్నప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి. రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అర్హత కలిగిన బధిర విభిన్నప్రతిభావంతులకు అనగా బిపిఎల్ రేషన్ కార్డు కలిగియుండి 18 సంవత్సరాలు ఆపై వయస్సు పెరిగిన అదే విధంగా 40 శాతం ఆపై వైకల్యం కలిగిన బధిర విభిన్నప్రతిభావంతులకు రాష్ట్రప్రభుత్వం ఉచితంగా టచ్ ఫోన్లను అందిస్తున్నది.

## మోడీ ప్రభుత్వం తెరచిన మూడో కన్ను ఆపరేషన్ మహాదేవ్ లో బస్మీ పటలమైన పహల్గం ఉగ్రవాదులు- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు .మేడ్చల్ కంటెస్టెంట్ ఎంఎల్ఏ ఏనుగు సుదర్శన్ రెడ్డి...



**ఘట్కేసర్ .జులై 28 పల్లె వెలుగు దినపత్రిక** భారత దేశ సార్వభౌమాధికారం దేశ ప్రజల ప్రాణాలపై దాడి చేస్తే ప్రతిస్పందన శివుడి మూడో కన్నుతో సమానమని ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారిని మట్టుబెట్టడమే నయా భారత్ యొక్క విలక్షణత అని కొనియాడిన సుదర్శన్ రెడ్డి గారు...సోమవారం ఉదయం జమ్మూ కాశ్మీర్ లోని హర్వాన్ ప్రాంతంలో నక్కిన ముగ్గురు పహల్గాం ఉగ్రవాదులను భారత సైన్యం మట్టు పెట్టడం ఆనందదాయకమని ఆయన పత్రికా ప్రకటనలో తెలిపారు..గతంలో ప్రపంచంలోని పేరేనిగన్నా అమెరికా ట్విన్ టవర్ పైన ఉగ్రదాడులను నిర్వహించిన వారిని మట్టుపెట్టడానికి అమెరికాలాంటి అగ్ర రాజ్యానికి దశాబ్దాల కాలం పట్టింది,కానీ నేటి భారత ప్రధాని మోడీ గారి నేతృత్వంలో పహల్గాం దాడి జరిగిన రోజుల వ్యవధిలోనే ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా మట్టుపెట్టడం మట్టుబెట్టడ జరిగిందని,దానికి కొనసాగింపుగా నేడు ఆ ఉగ్రవాద దాడుల్లో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చడం జరిగిందని ఇది భారతీయ పౌరులుగా మనందరికీ వంద దీపావళులు వెయ్యి దసరాలతో సమానం అని ఆయన హర్షాన్ని వ్యక్తం చేశారు....

## ప్రజావాణి దరఖాస్తులను అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తాం..





### జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) పి. చంద్రయ్య.

**మంచిర్యాల బ్యూరో జూలై 28, పల్లె వెలుగు** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జన్నారం, దండేపల్లి మండల వాసులు లక్షెట్టిపేట నుండి దండేపల్లి, జన్నారం మీదుగా నిర్మల్, ఆదిలాబాద్ రాష్ట్ర రహదారులపై పగటివేల భారీ వాహనాల రాకపోకలపై రాష్ట్ర అటవీ శాఖ విధించిన నిషేధాన్ని ఎత్తివేసేలా చర్యలు తీసుకొని మండలాల అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం కన్నేపల్లి గ్రామస్తులు కన్నేపల్లి, ముత్తాపూర్, అంకన్నపేట శివారులలో గల సీలింగ్, అసైన్డ్, ఇనాం, లావుని, ప్రభుత్వ భూములను పొందిన వాటికంటే ఎక్కువగా భూమి అనుభవిస్తున్న వారి భూముల కొలతలు చేయించి నిరుపేదలైన తమకు వ్యవసాయం చేసుకునేందుకు జీవనాధారం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం టేకుల బస్తీకి చెందిన తోట పోచన్న తనకు గల భూమిలో వేరొక వ్యక్తి ఇల్లు ఉన్నట్లుగా తప్పుడు సమాచారంతో ఇంటి నెంబరు పొంది పట్టా తీసుకున్నాడని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బొమ్మ శ్రీనివాస్ తన తండ్రి పేరిట కాంబోజి పేట శివారులో భూమి ఉందని, ఇట్టి భూమిని తమకు తెలియకుండా వేరొకరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తన పేరిట విరాసత్ పట్టా మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ధర్మరావుపేట గ్రామానికి చెందిన ముక్కిడి మల్లయ్య, ఏనుగు జనార్దన్ రెడ్డి రాళ్లవాగు ప్రాజెక్టు క్రింద కాలువ నిర్మాణం లో తమ భూమి పోయిందని, నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. బెల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన రాదండి లావణ్య తన పేరిట చెన్నూర్ శివారులో గల భూమిలో కొందరు అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ధర్మరావుపేట గ్రామస్తులు తమ దరఖాస్తులో తమ గ్రామ ఊర చెరువుకు చేపల పెంపకానికి వేలం పాట నిర్వహించాలని కోరారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన మొహమ్మద్ నిక్షత్ తబస్సుమ్ తాము 12 సం.ల క్రితం పెద్దపల్లి పట్టణానికి వచ్చామని, తమ రేషన్ కార్డు బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజావాణి కార్యక్రమంలో 72 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల మండల కార్యశాల

### తిరుమణి రవి గౌడ్



**తలకొండపల్లి జులై 28 పల్లె వెలుగు దినపత్రిక** తలకొండపల్లిమండల బీజేపీ అధ్యక్షుడు శ్రీ తిరుమణి రవి గౌడ్ గారి అధ్యక్షతన వెంకటరావు పేట్, ఎక్స్ రోడ్ పద్మ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశనికి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు హాజరై, కార్యకర్తలకు స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావడంపై దిశానిర్దేశం చేసారు.

**బీజేపీ ఆచారి గారు మాట్లాడుతూ....** కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. బీసీలను కేవలం ఓట్ల కోసమే వాడుకున్నది, వాడుకుంటున్నది. అందుకే ఎన్నికలొచ్చిన ప్రతిసారి బీసీ కార్డు వేసుకొని వస్తారు. కానీ మోదీ గారు దేశ ప్రజలందరి శ్రేయస్సు కోసం పనిచేస్తున్నారు. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు. అందుకే అన్ని వర్గాలకు ఉపయోగపడేలా.. సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నారు, అమలు చేస్తున్నారు. ఈ విషయాలను కార్యకర్తలే ప్రజల్లోకి తీసుకెళ్లాలి. తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మనమంతా గమనించాము. 6 గ్యారంటీలు.. 420 హామీలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతిమాటను కాంగ్రెస్ తప్పింది. కేంద్రం ప్రభుత్వం అన్ని వర్గాల కోసం ఆలోచిస్తుంటే.. కాంగ్రెస్ పార్టీ మాత్రం కేంద్ర పథకాలను ప్రజలకు అందకుండా కుట్రలు చేస్తుంది. అందుకే కార్యకర్తలు అంతా ప్రజలకు ఈ విషయాలను తెలియజేయాలి. మోదీ గారిని విమర్శించే స్థాయి, అర్హత ఈ రాష్ట్ర సీఎం రేవంత్ కు లేదు. మోదీ గారి కులం గురించి రేవంత్ మాట్లాడటం సిగ్గుచేటు. ఇలాంటోళ్లకు బుద్ధి రావాలి అంటే ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్ళాలి. భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి. భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశంలో బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలి..

### జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

**ఏలూరు,చీఫ్ బ్యూరో జూలై, 28:పల్లె వెలుగు** ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదికలో ప్రజల నుంచి అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పి జి ఆర్ ఎస్) లో ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీలను స్వీకరించిన వారిలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, డిఇఓ ఎం. వెంకటలక్ష్మమ్మ, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనరు భానుప్రతాప్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఎమ్. ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె భాస్కర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగంగా పరిష్కరించినపుడే ప్రభుత్వ అధికారులపై ప్రజలకు విశ్వాసం కలుగుతుందని దానితోపాటు వారి మన్ననలు పొందవచ్చున్నారు. పోలీస్ శాఖకు సంబంధించి అందిన అర్జీలను చట్టపరిధిలో తగు న్యాయం చేయాలన్నారు. అందిన అర్జీలలో కొన్ని. కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామానికి చెందిన చలమలశెట్టి గోపిమనోహర్ అర్జీనిస్తూ కోరుకొల్లు సహకార సంఘం నుంచి పిఎఫ్ కాంట్రిబ్యూషన్ ఇప్పించాలని కోరారు. టి. నర్సాపురం మండలం తెడ్లంకు చెందిన దండు వెంకటరామకృష్ణంరాజు అర్జీనిస్తూ తమ భూమిని సబ్ డివిజనల్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. టి. నర్సాపురం మండలం కె.జగ్గవరం కు చెందిన ఘంటా సత్యనారాయణ అర్జీనిస్తూ తమ వ్యవసాయభూమి రికార్డు ప్రకారం సర్వేచేయించి హద్దులు నిర్ణయించాలని కోరారు. కలిదిండికి చెందిన చావలి లక్ష్మి అర్జీనిస్తూ తన భర్త మరణించినందున తన పోషణ నిమిత్తం వింతంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. పెదవేగి మండలం కూచింపూడి , రామశింగవరం గ్రామానికి చెందిన గారపాటి మరియన్న అర్జీనిస్తూ పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరారు. నూజివీడు



మండలం మోకసనరసన్నపాలెం గ్రామానికి చెందిన గుండపునేని వెంకటరత్నం అర్జీనిస్తూ తమ సరిహద్దుపొలం వ్యక్తి తమ భూమిని ఆక్రమించుకున్నాడని, మాకు చెందవలసిన భూమిని ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. టి. నర్సాపురం మండలం మధ్యాహ్నపువారి గూడెం గ్రామానికి చెందిన గొల్లపల్లి నాగమణి అర్జీనిస్తూ తనకు బైపాస్ సర్జరీ జరిగిందని, డయాలసిస్ కూడా చేయించుకుంటున్నానని ఆర్ధిక ఇబ్బందులు ఉన్నందున దృష్ట్యా పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీత్లా భవాని వేడుకల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**కడ్తాల్ జులై 28 పల్లె వెలుగు దినపత్రిక** కడ్తాల్ మండలంలోని నార్లకుంట తండాలో సీత్లా భవాని వేడుకలు ఘనగ నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాలు పాడిపంటలు మంచిగా పండాలని సీత్లా భావాన్ని కొలుస్తారని తెలిపారు. బంజారాల సంప్రదాయాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలని సూచించారు. తమ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన దశరథ్ నాయక్ ని నార్లకుంటవాసులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూజా దేవా మాజీ ఎంపీటీసీ ప్రియా రమేష్ నాయకులు హానీయా రామచందర్ యాదయ్య హరికిషన్ బిచ్చ మహేష్ నట్రాజ్ రమేష్ రవి యాదయ్య భాస్కర్ శీను వినోద్ గణేష్ రమేష్ హరి రూప్ సింగ్ శ్రీను యువకులు నాయకులు తండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## యూరియా తిప్పలు

### -యూరియా కోసం రైతన్నల పడిగాపు

**కొత్తపల్లి** -మండలంలో ఖరీఫ్ సీజన్ కు సుమారు 3500 హెక్టార్ల దాకా రైతన్నలు మొక్కజొన్న పంటలను సాగుచేసుకున్నారు. ఈ పంటతో పాటు 900 హెక్టార్లదాక రెండవ పంటగా వరిని సాగుచేసుకున్నారు. అయితే మొదట్లో వర్షాలు పడక మొక్క జొన్న పంటలు ఎండుముఖం పట్టాయి. అయితే గత నాలుగురోజుల క్రిందట వర్షాలు కురిసాయి. దీంతో రైతన్నలు రసాయనిక ఎరువులు వేసేందుకు సిద్ధం అయ్యారు. అయితే రైతన్నలకు యూరియా అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. అన్నదాతలు యూరియా కోసం పడని తిప్పలు లేవు. ఈ తరుణంలో కొత్తపల్లి మండల కేంద్రంలోని నాగంపల్లి సోసైటీ వద్దకు సోమవారం ఒక యూరియాలోడు వస్తుందని తెలుసుకున్న కర్షకులు ఉదయం నుంచి యూరియా కోసల పడిగాపులు కాశారు. అన్నం, నీళ్ల మానేసి యూరియా కోసం ఎగబాకారు. కాని ఒక్క లోడు యూరియా అంటే సుమారు 450 బస్తాలు మాత్రమే వస్తాయి. అయితే ఒక్క యూరియా కోసం గువ్వలకుంట్ల, జి వీరాపురం, ఎం.లింగాపురం, కొత్తపల్లి గ్రామాలకు చెందిన సుమారు 200 మంది ఒక్క బస్తాలన్న రాకపోతాదా అని ఆశతో వేచిఉన్నారు. ఏదీ ఏమైన అన్నదాతలు యూరియాకోసం పడని తిప్పలులేవు. రైతులకు సరిపడ యూరియా సరఫరా చేయాలని రైతన్నలు అధికారులను కోరుతున్నారు. నాయకులకేనా..... రైతులకు యూరియాలేదా శీలం రాముడు రైతు, కొత్తపల్లి గ్రామం" నేను 14 ఎకరాలలో మొక్కజొన్న వేసుకున్నా, పంట ఏపుగా పెరిగి కంకి బాగా రావాలంటే ఈ సమయంలో యూరియా తప్పకుండా వేయాలి. వారం రోజుల నుంచి యూరియా కోసం ఆర్ఎసికె చుట్టూ తిరిగి అలసి పోయినా, ఇక్కడి యూరియాలోడు వచ్చిందని తెలిసి వచ్చిన ఉదయం 7 గంటల నుంచి కూర్చున్న ఒక్కబస్తాకూడా దొరకలేదు. నాయకులకు మాత్రమే యూరియా దొరుకుతుంది. రైతులకు మాత్రం దొరకడంలేదు. అధికారులు ఎక్కువ మొత్తంలో యూరియా సరఫరా చేయాలి



## విద్యార్థులకు శక్తి ఆప్ పై అవగాహన సదస్సు

**నంద్యాల ప్రతినిధి. జూలై 28 . పల్లె వెలుగు :**నంద్యాల ఎస్పీ అదిరాజ్ సింగ్ ఆదేశాల మేరకు మరియు మహిళా పిఎస్ సీఐ జయరాం ఉత్తర్వుల మేరకు డిస్టిక్ హెడ్ కోటర్ శక్తి టీమ్స్ సిబ్బంది రైతు బజార్ దగ్గరలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి పిల్లలకు అవగాహన కల్పించారు.ఆరో తరగతి నుండి పదవ తరగతి ఆడపిల్లలకు శక్తి యాప్స్ గురించి సైబర్ క్రైమ్ 1930 గురించి శక్తి వాట్సప్ నెంబర్ 7993485 111, గురించి చైల్డ్ మ్యారేజ్ గురించి ఎమర్జెన్సీ కాల్ 112 గురించి ఆడపిల్లలకు అవగాహన కల్పించారు.

# మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన - సిపిఐ

**కుక్కల నుండి పసిపిల్లల ప్రాణాలకు రక్షణ కల్పించండి.**
**మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ కు వినతి పత్రం అందజేత**
**-భార్గవ్, సీపీఐ మండల కార్యదర్శి**




బేతంచెర్ల జులై 28 (పల్లె వెలుగు . బేతంచర్ల పట్టణంలో కుక్కలను నియంత్రించాలని,సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా ఆధ్వర్యంలో బాధిత బాలుడు కిరణ్ (7) కుటుంబ సభ్యులతో మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన నిర్వహించి, కమిషనర్ హరిప్రసాద్ కు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించడమైనది. అనంతరం భార్గవ మాట్లాడుతూ,కుక్కల నుండి పసిపిల్లల ప్రాణాలను కాపాడాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీలో,ఆదివారం నాడు చిన్న బాలుడు మల్లీశ్వరి, రమేష్ (లేట్) దంపతుల మారుడు కిరణ్ (7) ఆడుకొని ఇంటికి వస్తుండగా, ఇంటి దగ్గర కుక్క దాడి చేయడంతో వెంటనే పిల్లవాడు భయంతో కేకలు వేయడంతో,స్థానికంగా ఉన్నవారు వచ్చి కుక్కను తరిమి,బాలుని ప్రాణాలు కాపాడడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని,పాఠశాలకు వెళ్లే విద్యార్థులు భయంతో బిక్కుబిక్కుమంటూ పాఠశాలకు వెళ్లే పరిస్థితి ఉందని, వాహనదారుల వెంట పడడంతో కిందపడి అనేక సందర్భాల్లో గాయాల పాలవుతున్నారని, రాత్రి వేళల్లో గస్తీ తిరిగే పోలీసు వారిని సైతం కుక్కలు వెంట పడుతున్నాయని, బేతంచర్లలో కుక్కల దాడులు చాలా ఎక్కువ అయ్యాయని, ప్రభుత్వ అధికారులు కుక్కలు నియంత్రిస్తున్నాము అని చెప్తున్నారే తప్ప,పలుమార్లు సంఘటనలు జరుగుతూనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి,మరోమారు ఇలాంటి సంఘటనలు జరగకుండా, పట్టణంలోని ప్రజలకు, చిన్న పిల్లలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ మండల కార్యదర్శులు ప్రదీప్, మధు,ఫారూఖ్,ఖాదిర్,సాయి, కుటుంబసభ్యులు రవి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# డోన్ ఎంఎల్ఎ కోట్ల నేడు బేతంచెర్ల కు రాక.

## ప్రకటన విడుదల చేసిన బేతంచెర్ల టిడిపి కార్యాలయం.



బేతంచెర్ల జులై 28 ( పల్లె వెలుగు మాజీ కేంద్ర మంత్రివర్యులు, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు ,డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిమంగళవారం ( నేడే) బేతంచెర్ల మండలంలో పర్యటిస్తారాని బేతంచెర్ల తెలుగు దేశం పార్టీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. మంగళవారంఉదయం 8 గంటలకు బేతంచెర్ల మండలం కొలుముల పల్లె గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 9 గంటలకు మండలం లోని బలపాలపల్లె గ్రామంలో, 10 గంటలకు పాపసాని కొట్టాల గ్రామంలో,11 గంటలకు తవిసి కొండ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. కనుక టిడిపి, జనసేన ,బిజెపి నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవల సిందిగా కోరుతున్నామని,బేతంచెర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రకటన విడుదల చేశారు.

# 10 వ జాతీయ తైక్వాండో పోటీలలో పథకాలు సాధించిన బేతంచెర్ల విద్యార్థులు.

## అభినంధించిన మాస్టార్ వెంకటేశ్వర్లు కోచ్ నాగన్న.



బేతంచెర్ల జులై 28 ( పల్లె వెలుగు విజయవాడ లోని రామ కోటయ్య ఇండోర్ స్టేడియం లో ఈ నెల 25,26,27 తేదీలు శుక్ర, శని, ఆదివారాలలో జరిగిన 10 వ జాతీయ ఓపెన్ తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలలో బేతంచెర్ల పట్టణానికి చెందిన చిన్నారులు మంచి ప్రతిభ కనబరిచారు.ఈ జాతీయ పోటీలలో 9 మంది విద్యార్థినీ, విద్యార్థులు విజేతలుగా నిలిచారు.ఎన్.దివ్యశ్రీ, యస్వంత్,ప్రశాంత్ వల్లి,జనీత్,ఉత్తేజ్ కుమార్ లు సిల్వర్ మెడల్స్ ను సాధించారు. అలాగే సహస్ర,జయ ప్రతీక్, జయ రామ్,రుత్విక్ సాయిలు కాంస్య పథకాలను సాధించారు.మెడల్స్ ను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను,మాస్టార్ వెంకటేశ్వర్లు,కోచ్ ఎన్ నాగన్న తదితరులు అభిందించారు. భవిష్యత్తులో బేతంచెర్ల తైక్వాండో విద్యార్థులు మరిన్ని పోటీలలో పాల్గొని, మంచి ప్రతిభ కనబరిచి,పథకాలను సాధించాలని కోచ్ నాగన్న,వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు.

# వంశధార ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగు నీరు అందించండి





**ఎత్తిపోతల పథకాల నుంచి తాత్కాలికంగా నీరు నిలుపుదల చేయండి**
**ప్రస్తుతం ఉన్న నీటి సామర్థ్యం కంటే మరో 200 క్యూసెక్ లు పెంచాలి**
**కాలువల్లో నీరు సజావుగా పారుదలకు తాత్కాలిక సిబ్బందిని నియమించండి**
**శివారు ప్రాంతాలకు సైతం సాగునీరు అందించాలి**
**ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

నిమ్మాడచీఫ్ బ్యూరో, జూలై 28:పల్లె వెలుగు శ్రీకాకుళం జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వంశధార ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందే విధంగా ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టాలని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుగారు ఆదేశించారు. ఈ మేరకు నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం అధికారుతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ వంశధార ఎడమ కాలువ పరిధిలో ఉన్న ఎత్తిపోతల పథకాల ద్వారా నీటి సరఫరాను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని సూచించారు. ప్రధానంగా పలాస, మేఘవరం, టెక్కలి, నందిగాం మండలాల పరిధిలో ఉన్న శివారు ఆయకట్టుకు నీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవలన్నారు. ప్రస్తుతం గొట్టాబ్యారేజీ నుంచి ఎడమ కాలువ ద్వారా అందిస్తున్న 1600 క్యూసేక్‌ల నీరుకు అదనంగా మరో 200 పెంచాలని సూచించారు. ఎడమ కాలువ ఆయకట్టులో పరివాహక ప్రాంతాల్లో ఉన్న మండలాలకు మినహాయించి ముందుగా దిగువ ఆయకట్టుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం నారుమళ్లు సిద్దంగా ఉన్న ప్రాంతాల్లో రైతులు నాటులు నాటువేసేందుకు వీలుగా నీరు అందించాలని చెప్పారు. ఆ దిశగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. మరో వైపు కాలువలకు గండ్లు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నీరు సజావుగా వేల్లేందుకు పర్యవేక్షించేందుకు తాత్కాలిక సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుంగా సాగునీరు అందించడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వంశధార ప్రాజెక్టు ఛైర్మన్ అరవల రవీంద్ర, ఇరిగేషన్ అధికారులు స్వర్ణకుమార్, బి.శేఖర్, మన్మధరావు, తదితరులు పాల్గొన్నారు.



# లో వోల్టేజ్ సమస్య పరిష్కారం - ప్రజల హర్షం

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి లక్ష్యం

## ఇంద్రనగర్ టిడిపి ఇన్చార్జ్ రామకృష్ణ



ఆదోని, జూలై 28: పల్లె వెలుగు ఆదోని పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో గత కొన్ని నెలలుగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. స్థానిక టిడిపి ఇందిరా నగర్ ఇంచార్జి %×.జ%. రామకృష్ణ అడ్వకేట్ ప్రజల తరపున ఈ సమస్యను ఆదోని టిడిపి ఇంచార్జి కె. మీనాక్షి నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే చర్యలు ప్రారంభమయ్యాయి. లో వోల్టేజ్ సమస్య పరిష్కారం అవడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భూతం నాయకులు ముందుకు సాగుతున్నారని చెప్పవచ్చు.స్థానిక ఇందిరమ్మ విగ్రహం వెనుకభాగంలో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు శక్తివంతమైన ట్రాన్స్ఫార్మర్‌ను కూడా స్థాపించారు. దీని ద్వారా ఇప్పటివరకు రాత్రివేళల్లో బలహీనమైన విద్యుత్ సరఫరా కారణంగా గృహోపకరణాలు పనిచేయక ఇబ్బంది పడిన ప్రజలకు భారీగా ఉపశమనం లభించింది. ప్రజలు ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యుత్ శాఖ అధికారులు డీఈ పురుషోత్తం,ఏఈ లోకేష్, లైన్ ఇన్స్పెక్టర్ వీరరాజులు, లైన్ మన్ ఈశ్వర్ నాయిక్ చేసిన కృషిని ప్రశంసించారు. ఇప్పటివరకు చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు రాత్రివేళల్లో చీకట్లోనే ఉండాల్సి వచ్చేది. ఫ్యాన్ కూడా సరిగా తిరగక విసిగిపోయేవాళ్లం. ఇప్పుడు కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కావడంతో మాకు నిజమైన ఉపశమనం లభించింది" అని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన ఇందిరా నగర్ ఇంచార్జ్ %×.జ%. రాకేష్,శాంతమూర్తి, కృష్ణ మేస్త్రి, వీరయ్య, నాగన్న, ఊరుకుందు, గౌస్, %ఖ%. బాలు, బాలరాజు, సోమప్ప, %ఎ%. హనుమంతు, మౌలాలి, రాజేష్, మాభు తదితరులు పాల్గొన్నారు. నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగే సమస్యలపై కూటమి ప్రభుత్వం వేగంగా స్పందిస్తుంది. విద్యుత్ సమస్యలతో పాటు ఇతర ప్రాధాన్యత గల సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తాం అని తెలిపారు. ఇందిరానగర్ ప్రజలు ఈ పరిణామాన్ని స్వాగతిస్తూ విద్యుత్ శాఖ సిబ్బందికి మరియు స్థానిక టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యవసాయానికి 'ప్రభుత్వ డ్రోన్' సాయం





**80 శాతం సబ్సిడీతో రైతు బృందాలకు డ్రోన్స్ ను అందిస్తున్న కూటమి ప్రభుత్వం**
**సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలని**
**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

నిమ్మాడ, చీఫ్ బ్యూరో జూలై 28 పల్లె వెలుగు ఆరుగాలం శ్రమించే రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేయాలని దేశంలోనే తొలిసారిగా కూటమి ప్రభుత్వం 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు అందిస్తోందని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం వ్యవసాయానికి ఉపయోగించే డ్రోన్ ను ప్రారంభించి, డ్రోన్ పనితీరును పరిశీలించి, నందిగాం మండలం నరేంద్రపురం రైతులకు డ్రోన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ సాగుకు సాంకేతికతను జోడిస్తే కూలీ ఖర్చులు, సమయం ఆదా అవుతుందని అన్నారు. ఒక ఎకరంలో పురుగుమందు పిచికారీ చేయడానికి డ్రోన్ కు ఏడు నిమిషాలు సమయం తీసుకుంటుందని చెప్పారు. అదే రైతు భుజాన వేసుకుని స్ప్రే చేయాలంటే రెండు గంటల సమయం తీసుకుంటుందని అన్నారు. ప్రతి ఒక్క రైతు కాలానుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. డ్రోన్ వాడకంతో సాగు ఖర్చు తగ్గి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. పంటల పెరుగుదల , తెగుళ్ల నియంత్రణను పర్యవేక్షించడంతోపాటు దిగుబడి పెంచడానికి డ్రోన్ లు సహాయపడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నమో డ్రోన్ దీదీ పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బ్రౌచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు త్రినాథ స్వామి, జగన్మోహనరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# దేవులపల్లి రమేశ్ కు అక్షర కణిక పురస్కారం

సిద్దిపేట, నంగునూర్, జులై 28 నంగునూరు మండల కేంద్రానికి చెందిన బీసీ గురుకుల ఎంజేపీ తెలుగు అతిథి ఉపాధ్యాయుడు, దేవులపల్లి రమేశ్ కు అక్షర కణిక పురస్కారం లభించింది. హైదరాబాద్ డి,ఐఎమ్,సి డాన్స్ స్టూడియోలో కణిక సాహిత్య సామాజిక సేవ, విద్యారంగ వేదిక, కణిక ఆత్మీయ కలయిక సందర్భంగా సాహిత్య సేవలు అందిస్తున్నందుకు గాను, కణిక వ్యవస్థాపక అధ్యక్షులు కులకర్ణి రమాదేవి,ద్యాసం సేనాధిపతి, కణిక ప్రధాన కార్యదర్శి విజయ కుమారి, పొర్ల వేణుగోపాల్ చేతులు మీదుగా కవి,రచయిత దేవులపల్లి రమేశ్ ను అక్షర కణిక పురస్కారంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రచయిత దేవులపల్లి రమేశ్, మాట్లాడుతూ. తన సేవలను గుర్తించి అక్షర కణిక పురస్కారం ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మన తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం మనందరి మీద ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కణిక సభ్యులు, సత్యనీలిమ, వరలక్ష్మి, సుధా కొలచన,గిరిజ రాణి, సాయి స్రవంతి జాదవ్, కృష్ణకుమారి, భరద్వారాజ్, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.




## 13 ఏళ్ల పాటు ప్రతి రోజూ 28 డాలర్లు ఫైన్ కట్టిన బిల్ గేట్స్... ఎందుకంటే...!

మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఒక కారు కోసం ఏకంగా 13 ఏళ్లు ఎదురుచూశారు. అంతేకాదు, ఆ కారు తన వద్ద ఉంచుకున్నందుకు రోజుకు 28 డాలర్ల జరిమానా కూడా కట్టారు! ఇదొక ఆసక్తికరమైన అంశం.

గేట్స్ 1988లో పోర్షే 959 అనే అరుదైన స్పోర్ట్స్ కారును కొనుగోలు చేశారు. ప్రపంచంలో ఇలాంటి కార్లు కేవలం 337 మాత్రమే ఉన్నాయి. అయితే, ఈ కారు అమెరికాలోని రోడ్ల భద్రతా నియమాలకు, కాలుష్య నిబంధనలకు అనుగుణంగా లేకపోవడంతో దీన్ని దేశంలోకి అనుమతించలేదు. దాంతో గేట్స్ తన కలల కారును 13 ఏళ్లపాటు ఒక గోడౌన్ లో ఉంచాల్సి వచ్చింది. ఈ సమయంలో, రోజుకు 28 డాలర్ల (రూ.2,400) చొప్పున జరిమానా చెల్లించారు. మొత్తం మీద లక్షా 32 వేల డాలర్లకు పైగా జరిమానా కట్టారు. ఈ సమస్యను పరిష్కరించడానికి గేట్స్, ఆపిల్ సహ-వ్యవస్థాపకుడు స్టీవ్ వోజ్నియాక్‌తో కలిసి అమెరికా కాంగ్రెస్‌ను సంప్రదించారు. వారి కృషి ఫలితంగా 1999లో "షో అర్ డిస్‌ప్లే" అనే కొత్త నిబంధన వచ్చింది. ఇది చారిత్రాత్మకంగా లేదా సాంకేతికంగా ముఖ్యమైన వాహనాలను కొన్ని పరిమితులతో దిగుమతి చేసుకోవడానికి అనుమతిస్తుంది. ఈ నిబంధన వచ్చాక, 2001లో బిల్ గేట్స్ తన పోర్షే కారును చట్టబద్ధంగా నడపడం మొదలుపెట్టారు. అప్పటితో ఆయన జరిమానాల కష్టాలు తీరాయి. గేట్స్ చేసిన ఈ ప్రయత్నం కేవలం ఆయన కోసమే కాదు, భవిష్యత్తులో కార్ల సేకరణదారులు, విద్యాసంస్థలు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

## అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

ఏలూరు,చీఫ్ బ్యూరో జూలై, 28: పల్లె వెలుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదికలో ప్రజల నుంచి అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పి జి ఆర్ ఎస్) లో ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీలను స్వీకరించిన వారిలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, డిఇఓ ఎం. వెంకటలక్ష్మమ్మ, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనరు భానుప్రతాప్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఎమ్. ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె భాస్కర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగంగా పరిష్కరించినపుడే ప్రభుత్వ అధికారులపై ప్రజలకు విశ్వాసం కలుగుతుందని దానితోపాటు వారి మన్ననలు పొందవచ్చున్నారు. పోలీస్ శాఖకు సంబంధించి అందిన అర్జీలను చట్టపరిధిలో తగు న్యాయం చేయాలన్నారు. అందిన అర్జీలలో కొన్ని. కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామానికి చెందిన చలమలశెట్టి గోపిమనోహార్ అర్జీనిస్తూ కోరుకొల్లు సహకార సంఘం నుంచి పిఎఫ్ కాంట్రిబ్యూషన్ ఇప్పించాలని కోరారు. టి. నర్సాపురం మండలం తెడ్లంకు చెందిన దండు వెంకటరామకృష్ణంరాజు అర్జీనిస్తూ తమ భూమిని సబ్ డివిజనల్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. టి. నర్సాపురం మండలం కె.జగ్గవరం కు చెందిన ఘంటా సత్యనారాయణ అర్జీనిస్తూ తమ వ్యవసాయభూమి రికార్డు ప్రకారం సర్వేచేయించి హద్దులు నిర్ణయించాలని కోరారు. కలిదిండికి చెందిన చావలి లక్ష్మి అర్జీనిస్తూ తన భర్త మరణించినందున తన పోషణ నిమిత్తం వింతంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. పెదవేగి మండలం కూచింపూడి , రామశింగవరం గ్రామానికి చెందిన గారపాటి మరియన్న అర్జీనిస్తూ పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరారు. నూజివీడు



మండలం మోకసనరసన్నపాలెం గ్రామానికి చెందిన గుండపునేని వెంకటరత్నం అర్జీనిస్తూ తమ సరిహద్దుపొలం వ్యక్తి తమ భూమిని ఆక్రమించుకున్నాడని, మాకు చెందవలసిన భూమిని ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. టి. నర్సాపురం మండలం మధ్యాహ్నపువారి గూడెం గ్రామానికి చెందిన గొల్లపల్లి నాగమణి అర్జీనిస్తూ తనకు బైపాస్ సర్జరీ జరిగిందని, డయాలసిస్ కూడా చేయించుకుంటున్నానని ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున దృష్ట్యా పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 45 వినతులు.

### కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో జూన్ 28 పల్లె వెలుగు తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 45 వినతులు వచ్చాయని కమిషనర్ మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 21 మంది తమ సమస్యలు తెలుపగా, 24 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కోరారు. నగరపాలక సంస్థ రోడ్లలో వాహనాల పార్కింగ్ అరికట్టాలని, గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ వద్ద వ్యర్థాలు తొలగించాలని కార్పొరేటర్ ఎస్.కె.బాబు కోరారు. సమస్యలను దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించేందుకు సి.పి.ఎం. నాయకులు కమిషనర్ ను అభినందించారు. భవానీ నగర్ లోని మురుగడు సందు ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారు పరిశీలించాలని, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న పెద్ద గుంత పూడ్చాలని, చెట్ల కొమ్మలు నరికిన వెంటనే తోలగించాలని, భూగర్భ డ్రైనేజీ కాలువలు ఓవర్ ఫ్లో అరికట్టాలని, మసీదు వీధిలోని చెత్త కుప్పలు తొలగించాలని, లీలా మహల్ నుండి కరకంబాడి మార్గంలో వీధి దీపాలు వెలిగించాలని, గంగమ్మ గుడి మార్గంలో కాలువలు ఏర్పాటు చేయాలని, గిరిపురం.నందు వేసిన బోర్ కు మోటార్ బిగించాలని, బైరాగిపట్టెడ లో సెట్ బ్యాక్ లేకుండా జరుగుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, వెంకట రెడ్డి కాలనిలో పగిలిన పైప్ లిన మరమ్మత్తులు చేయించాలని కోరారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో అర్హతగల ప్రతి పేదవానికి పక్కాఇల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం.



## రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారధి,వంగలపూడి అనిత

ఏలూరు/కైకలూరుచీఫ్ బ్యూరో,జూలై 28 పల్లె వెలుగు కైకలూరు సియన్ ఆర్ గార్డెన్స్ లో సోమవారం నియోజక వర్గంలో ఇళ్ళ నిర్మాణాలు,ఇళ్ల పట్టాలు,ఇతర సమస్యలపై రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత,శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ సంయుక్తంగా అధికారులతో సమీక్ష సమావేశం పాల్గొన్నారు.నియోజక వర్గంలో మండలాలు వారీగా ఇళ్ల నిర్మాణాలు,ఇళ్ల స్థలపట్టాలు, ఇతర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే నాలుగేళ్లలో అర్హతగల ప్రతి పేదవానికి పక్కాఇల్లు నిర్మించాలన్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.కైకలూరు నియోజకవర్గంలో గృహ నిర్మాణ సమస్యలపై స్థానిక సిఎన్ఆర్ గార్డెన్స్ సమీక్ష నిర్వహించారు. కైకలూరు గ్రీన్ విలేజ్,కలిదిండి, మండవల్లి మండలాల్లోని లే అవుట్లలో సమస్యలపై సమీక్ష నిర్వహించారు.తొలుత కైకలూరు గ్రీన్ విలేజీని సందర్శించి అక్కడ అభివృద్ధికి నోచుకోక అస్తవ్యస్థంగా ఉ న్న ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారుల సమస్యను,తాగునీటి సమస్యను,విద్యుత్తు వంటి మౌలిక సమస్యలను స్వయంగా పరిశీలించానని అన్నారు.గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో 15 లక్షలు 30 లక్షలు పక్కా గృహాలు నిర్మిస్తున్నామని ఆర్భాటపు ప్రచారాలు చేసి చివరకు లబ్దిదారులను నిండా ముంచేసిందని ఆరోపించారు. ఒక ప్రణాళిక లేకుండా ఒక విజన్ లేకుండా గృహనిర్మాణ పథకం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు.ఫలితంగా లబ్దిదారులు తీవ్రంగా నష్ట పోయారని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చే నాలుగేళ్లలో అర్హత కలిగిన మిగిలిన ప్రతి పేదవానికి అర్బన్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు చొప్పున నివేశనా స్థలాలు మంజూరు చేసి రూ. 2.50 లక్షలు చొప్పున మంజూరు చేస్తుందని తెలిపారు. అదనంగా బీసీలకు,ఎస్సీలకు రూ 50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ 75 వేలు నుంచి రూ 1 లక్ష చొప్పున అదనంగా నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారన్నారని తెలిపారు. స్వంతంగా ఇళ్లు నిర్మించుకునే లబ్దిదారులకు రూ. 1 లక్ష వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. కైకలూరు గ్రీన్ విలేజ్లో అసంపూర్తిగా నిలిచి పోయిన ఇళ్లను త్వరితగతిన క్రొత్త కాంట్రాక్టరుతో నిర్మాణాలు పూర్తి చేస్తామని,అందుకు కావాల్సిన నిధులు సమకూరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రీన్ విలేజ్లో రోడ్లు,విద్యుత్తు,తాగునీరు వంటి ప్రధాన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని మంత్రి సారథి స్పష్టం చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో గృహ నిర్మాణాల్లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిగిందని, దాని ఆధారంగా బాధ్యులపై చర్యలు కూడా ఖచ్చితంగా తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రత్యేక అతిథిగా హాజరైన రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం,అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లే దమ్ము ఒక కూటమి నాయకులకే ఉందని స్పష్టం చేశారు.ఎందుకంటే సంక్షేమం,అభివృద్ధి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నని పేర్కొన్నారు. ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు.అలాగే ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అభివృద్ధి జరుగుతోందా లేదా అన్న విషయాలపై బాధ్యతాయుతంగా కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకోవటం గర్వకారణం అన్నారు.గత ప్రభుత్వంలో అక్రమ అరెస్టులు తప్ప సంక్షేమం,అభివృద్ధి కానరాలేదన్నారు.అలాగే గత ప్రభుత్వంలో దోపిడీలకు, అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరిని శిక్షిస్తామని, సంక్షేమ పథకాల అమలుతోపాటు అక్రమార్కులపై చర్యలు ఉంటాయని ఆమె ఉద్ఘాటించారు.కైకలూరు నియోజకవర్గంలో 'డాగ్ ట్రైనింగు సెంటరు' ఏర్పాటుకు కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన స్థానిక ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో రక్షిత తాగునీటి సమస్య పరిష్కారానికి ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని,రూ. 2.40 కోట్లతో డ్రెయినేజీ వ్యవస్థను అభివృద్ధి



చేస్తున్నామని అన్నారు. అలాగే కైకలూరు గ్రామ పంచాయతీ సమస్యను రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని, తాగునీరు, పారిశుధ్య సమస్యలకు పరిష్కారం చూపుతామని అన్నారు. నియోజకవర్గంలో పక్కాగృహ నిర్మాణ వ్యవస్థపై పూర్తిగా అసంతృప్తి ఉందని, కైకలూరు గ్రీన్ విలేజీ రూ 200 కోట్లు ఖర్చుపెట్టినా లబ్ది దారులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారన్నారు. లబ్ధిదారుల ఎంపికలోను తప్పులు జరిగాయని అన్నారు.లే-అవుట్లలో కొన్ని ప్లాట్లు ఇంకా లబ్ధిదారులకు కేటాయించలేదని, రహదారులు నిర్మాణం జరగలేదని,డ్రెయిన్ల నిర్మాణం జరగలేదని,తాగునీరు, విద్యుత్తు సౌకర్యం పూర్తిస్థాయి లో కల్పించలేదని అన్నారు. చాలా ఇళ్లు అసంపూర్తిగా నిలిచి పోయాయన్నారు. అలాగే కలిదిండిలో 600 మందికి ప్లాట్లు కేటాయించారని, రెండు ఇళ్లు మాత్రమే నిర్మాణంలో ఉన్నాయని,మిగిలిన ప్లాట్లు మొత్తం లెవిలింగు చేయాల్సి ఉందని, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ. 6 నుంచి 7 కోట్లు అవసరం అవుతాయని అన్నారు. మండవల్లిలో కూడా అదే పరిస్థితి ఉందన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాల్సి ఉందని మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ఏపి గృహ నిర్మాణ ఎండి యం.శివ ప్రసాదు,మాజీ శాసన మండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, మాజీ శాసన సభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ గృహ నిర్మాణ శాఖ పిడి జి.వి.వి. సత్యనారాయణ, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు,డ్వామా పిడి కె.వి. సుబ్బారావు,జిల్లా పంచాయతీ శాఖ అధికారి కె.అనురాధ, జిల్లా పరిషత్తు సిఇవో యం. శ్రీహరి,ఆర్ బ్ల్యూఎస్ అధికారి జి.త్రినాథ బాబు,పంచాయతీ రాజ్ ఇంచార్చి పిడి కె.శ్రీని వాసు,డిఇలు, అసిస్టెంటు ఇంజినీర్లు, తహశీల్దార్లు, యంపిడివోలు, ఇతర ప్రభుత్వ అధికారులు, వర్క్ ఇన్స్పెక్టర్లు, కూటమి నాయకులు,గ్రీన్ విలేజీ లబ్ధిదారులు,స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు..

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.... గౌరు.

### పోతిరెడ్డి పాడును సందర్శించిన గౌర వెంకట్ రెడ్డి.

### ఎన్ సీ ఎల్ పవర్ ప్రాజెక్టును సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్న గౌరు.



జూపాడుబంగ్లా ,జూలై: 28 పల్లె వెలుగు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గౌరు వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం జూపాడు బంగ్లా మండల లోని పోతిరెడ్డి హెడ్ రెగ్యులేటర్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుండి దిగువ ప్రాంతాలకు ఎంత నీరు విడుదల చేస్తున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో ఎగువ ప్రాంతంలో వర్షాలు భారీగా కురవడంతో ప్రాజెక్టులు నీటితో కలకలాడుతున్నాయని అన్నారు. సకాలంలో రైతులకు సాగునీరు , త్రాగునీరు అందించడంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలించాయన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు మిగులు జలాలు నందికొట్కూరు నియోజకవర్గం లోని ప్రాజెక్టులు హంద్రీనీవా,మచ్చుమర్రి ఎత్తిపోతల ద్వారా,పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా రైతులకు సాగునీరు అందిస్తున్నామన్నారు. హంద్రీనీవా ఎత్తిపోతల ద్వారా అనంతపురం ,కడప ,చిత్తూరు జిల్లాలోని రైతులకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నీటి నుండి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న ఎన్ సి ఎల్ పవర్ ప్రాజెక్టును సందర్శించి అక్కడే అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోతులపాడు మాజీ సర్పంచ్ రవికాంత్, పాణ్యం నియోజకవర్గ టిడిపి నాయకులు ,అధికారులు పాల్గొన్నారు.



# గణేకల్లు బుక్ కీపర్ తొలగింపుపై పొదుపు మహిళల ఆందోళన!

## ధర్నాకు సంఘీభావంగా సిపిఎం నేతల మద్దతు!

## 18 ఏళ్లగా పనిచేస్తున్న అర్థాంతరంగా తొలగిస్తే మా పరిస్థితి ఏంటి?

## డబ్బే ప్రాధాన్యమంటున్నా కూటమి నాయకులు

## పాలకుల ఒత్తిడితోనే తొలగింపు అధికారుల అంగీకారం!

ఆదోని, జూలై 28 పల్లె వెలుగు గణేకల్లు గ్రామంలో 18 సంవత్సరాలుగా గ్రామ బుక్ కీపర్గా సేవలందిస్తున్న ఎం. నాగవేణిని అకారణంగా తొలగించడంపై గ్రామ పొదుపు సంఘాల మహిళలు సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీగా ధర్నాకు దిగారు. గ్రామస్థుల అభిప్రాయాన్ని తీసుకోకుండానే, రాజకీయ ఒత్తిడితో సి.లక్ష్మీనరసమ్మను కొత్త బుక్ కీపర్గా ఆన్లైన్లో నమోదు చేయడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ధర్నాకు భాగ్యలక్ష్మి గ్రామ సంఘం అధ్యక్షురాలు బీ. హనుమక్క నాయకత్వం వహించగా, సిపిఎం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి లింగన్న, కార్యవర్గ సభ్యులు వీరారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి తదితరులు సంఘీభావం తెలిపారు. "డబ్బులు ఇచ్చినవారికే పదవులా?", "నిజాయితీగా పని చేసినవారిని ఎందుకు తొలగిస్తున్నారు?" అంటూ మహిళలు నినాదాలు చేశారు. నాగవేణి మాట్లాడుతూ %-%



"జీతం లేకుండా 13 ఏళ్లుగా స్వచ్ఛందంగా సేవలు అందించాను. కాంగ్రెస్, టిడిపి, వైసీపీ %-% అన్ని ప్రభుత్వాల హాయాల్లో నేను పనిచేశాను. 2007లో ప్రారంభమై, 2024 వరకు అంకితభావంతో పని చేశాను. అప్పుడు తొలగించలేదే, ఇప్పుడు ఎందుకు తొలగిస్తున్నారు?" అని వేదన వ్యక్తం చేశారు. "కొత్త బుక్ కీపర్ వస్తే మా లోన్ ఖాతాలు తారుమారవుతాయి. లావాదేవీలు గందరగోళమవుతాయి" అని పొదుపు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది వ్యక్తిగత సమస్య కాదని, 65 పొదుపు సంఘాల మహిళల ప్రశ్న అని అన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం అధికారులు స్పందిస్తూ "ఐదుగురు ప్రతినిధులచే స్పందన అర్జీ ఇవ్వండి" అని సూచించగా, "తాము మొత్తం గ్రామాల తరఫున వచ్చాం, అధికారి స్వయంగా వచ్చి హామీ ఇవ్వాలి" అని మహిళలు పట్టుబట్టారు. అనంతరం ఏవో వసుంధర వచ్చి "ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాను" అని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా ధర్నా విరమించారు. వెలుగు ఏపీఎం వీరన్న, వెలుగు సిసి రవి మాట్లాడుతూ అధికార కూటమి నాయకుల ఒత్తిడితోనే ఆన్లైన్లో మార్పు జరిగింది. త్వరలో గ్రామ సభ నిర్వహించి

సభ్యుల అభిప్రాయంతో నిర్ణయం తీసుకుంటాం" అని తెలిపారు. ఈ ధర్నాలో గణేకల్లు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిపిఎం నేత వీరారెడ్డి మాట్లాడుతూ %-% "డబ్బుతో పదవులు కొంటున్న ఈ వ్యవస్థను ప్రజలు ఎదిరించాలి. అవసరమైతే వంటవార్పుతో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మళ్లీ ధర్నా చేస్తాం" అని హెచ్చరించారు.

## మండలంలో ఘనంగా నాగుల చవితి వేడుకలు



రుద్రవరం ప్రతినిధి జూలై 28 (పల్లె వెలుగు : శ్రావణమాసం శుద్ధ చవితి, పంచమి తిథులను పురస్కరించుకుని రుద్రవరం మండలంలో నాగుల చవితి, గరుడ పంచమి వేడుకలను భక్తులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు వివిధ గ్రామాల్లో కొలువై ఉన్న నాగేంద్రుని పుట్టలలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోయడం అనాదిగా వస్తున్న ఆచారం అని, ఈ పూజల వల్ల సకల దోషాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయని పూజారి వారణాసి గోపి శర్మ తెలిపారు. ఈ పూజలు చేయడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని, సంతానం లేని వారికి పుత్ర సంతానం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో పూజారి వారణాసి గోపి శర్మ, శివ, మరియు ఇతర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలు మండలంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com